ప్రజాబలం

20 జూన్ 2026 శనివారం

# డేంజర్ లో 200 జిల్లాలు

12 రాష్ట్రాలపై ఎల్‌నినో పంజా.. ఇదైతే పక్కా. దాదాపు 60 శాతం దేశాన్ని కబళించబోతోంది ఎల్‌నినో రక్కసి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన హైఅలర్ట్ ఇది. ఖరీఫ్ సీజన్‌ను మొదట్లోనే తుంచి పడేసేలా, వీలైతే రబీని కూడా డ్యామేజ్ చేసేలా, ఇప్పటికే కరవు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. విషాదం ఏంటంటే, ఎల్‌నినో పీడిత 12 రాష్ట్రాల్లో మన తెలుగు రాష్ట్రాలు కూడా ఉన్నాయి. సాగునీటి కోసం రైతాంగం, తాగునీటి కోసం సామాన్య జనాభా అలమటిస్తోంది. ఎల్‌నినో ఎఫెక్ట్ దేశాన్ని ఎటు తీసుకెళ్తుందిఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయం దెబ్బతింటుందన్న భయాందోళనలు నెలకొన్నా మరోవైపు కేంద్రం వద్ద ప్రస్తుతం భారీగా ఆహారధాన్యాల నిల్వలు ఉండడంతో ఆహారభద్రతపై ఎలాంటి ఎల్‌నినో ప్రభావం ఉండబోదని కేంద్ర ప్రభుత్వం భరోసా ఇస్తోంది. అయితే ఈ నిల్వలను వృథా కాకుండా సరిగ్గా పంపిణీ, విక్రయాలు సాగించగలిగితేనే ధరలు అదుపులో ఉంటాయి. దీనికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ అనే పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే వర్షాభావంతో దేశంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 200కు పైగా జిల్లాల్లో వ్యవసాయానికి ముప్పు వచ్చే పరిస్థితులు కమ్ముకొస్తున్నాయి. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉన్న 12 రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ఉన్నాయి. వర్షాలు సకాలంలో పడకపోవడంతో వరి వంటి నీటి అవసరాలపై ఎక్కువగా ఆధారపడే పంటల ఉత్పత్తికి ముప్పు ఏర్పడుతుంది. అయితే ప్రస్తుతం కేంద్రం వద్ద జూన్ 1 నాటికి రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల నిల్వలు 122 మిలియన్ టన్నుల వరకు ఉండడం విశేషం. ఏడాది పొడుగునా వరి వినియోగానికి ఇవి సరిపోతాయి. మొత్తం నిల్వల్లో 68.43 మిలియన్ టన్నుల వరి, 53.41 మిలియన్ టన్నుల వరకు గోధుమలు ఉన్నాయి. ఈ భారీ నిల్వల్లో సుమారు 80 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందించాలంటే ఏటా 56 మిలియన్ టన్నులు అవసరం కాగా, ప్రస్తుత నిల్వలు దాదాపు రెండేళ్లపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఉచితంగా సరఫరా చేయడానికి సరిపోతాయి. అందువల్ల దేశానికి ఆహార భద్రతపై భరోసా లభిస్తోంది. ఎల్‌నినో ప్రభావం వల్ల సాధారణ వర్షపాతం నమోదు కాకపోయినా ప్రాథమిక ఆహార లభ్యతకు ఎలాంటి ఢోకా లేదు. ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (ఒఎంఎస్ఎస్) ద్వారా గోధుమ, బియ్యం వంటి ఆహార ధాన్యాలను రాష్ట్ర ప్రభుత్వాలతోసహా భారీ సంఖ్యలో వినియోగదారులకు విక్రయించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ సంక్షేమ పథకాల కోసం ఎఫ్‌సిఐ నుండి నేరుగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేయవచ్చు. ఆహార భద్రతను నిర్వహించడం, నిల్వలు వృథా కాకుండా చూడడం, మార్కెట్లో ధరలను అదుపులో ఉంచడం ఈ ఒఎంఎస్ఎస్ పథకం ఉద్దేశం. 2025 26లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 176.04 మిలియన్ టన్నులు కాగా, అంతకన్నా ఎక్కువగా 176.16 మిలియన్ టన్నుల ఉత్పత్తిని 2026 27లో సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో 123.15 మిలియన్ టన్నుల వరి, 8.4 మిలియన్ టన్నుల కాయధాన్యాలు, 28.92 మిలియన్ టన్నుల చమురు గింజలు, 13.56 మిలియన్ టన్నుల చిరుధాన్యాలు. 31.04 మిలియన్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి చేయాలని చూస్తున్నారు. అయితే ఆహార ధాన్యల సద్వినియోగానికి ఒఎంఎస్ఎస్ పథకానికి భారీ కేటాయింపులు అవసరమని, ఇథనాల్ (ఇంధనం) ఉత్పత్తి కోసం సబ్సిడీ ధరలో బియ్యం కోటా కేటాయింపును తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. భారత ఆహార సంస్థ దగ్గర ఉన్న బియ్యాన్ని క్వింటాలుకు రూ. 2320 వంతున భారీ సబ్సిడీతో గతంలో ప్రభుత్వం కేటాయించింది. అయితే పెరుగుతున్న ఆహార భద్రత ఆందోళనలు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బియ్యం నిల్వలను కాపాడుకోవాలని, ధరల పెరగకుండా అదుపులో ఉంచడానికి ఈ కేటాయింపులు భారీగా తగ్గించాలని మాజీ అగ్రికల్చరల్ సెక్రటరీ సిరాజ్ హుస్సేన్ సూచించారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర 4.5 మిలియన్ టన్నుల వరకు పప్పుధాన్యాల నిల్వలు ఉన్నాయి. వీటి ధరలను అదుపులో ఉంచడం చాలా అవసరం. ఇదిలా ఉండగా వాతావరణ శాఖ అంచనా ప్రకారం సాధారణ వర్షపాతం 62.1 మిమీ కాగా, జూన్ 15 వరకు 42.4 మిమీ వర్షపాతమే లభించింది. అంటే దేశం మొత్తం మీద 32 శాతం లోటు వర్షపాతం కనిపిస్తోంది. సాధారణంగా దీనిని ఎదుర్కోడానికి కేంద్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా పప్పు ధాన్యాల సాగు చాలా మందకొడిగా ప్రారంభమైంది. గత ఏడాదితో పోలిస్తే ఈ జూన్ 12 నాటికి పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం 43 శాతం తగ్గిపోయింది. కంది, మినుము, పెసర, వంటి పంటల విత్తనాలు విత్తడం భారీగా పడిపోయింది. కర్ణాటక, మహారాష్ట్రలోని పప్పుధాన్యాల ఉత్పత్తి అత్యధికంగా జరిగే కీలక ప్రాంతాల్లో రైతులు వరుణ కటాక్షం కోసం నిరీక్షిస్తున్నారు. జూన్ 12 వరకు కంది విత్తనాలను 0.09 లక్షల ఎకరాల్లో వేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ కంది సాగు విస్తీర్ణం 57 శాతం తక్కువ. మినుములు 0.27 లక్షల ఎకరాల్లో విత్తగా, గత ఏడాది ఇదే సమయానికి 0.35 లక్షల ఎకరాల్లో వేయడమైంది. అంటే 22 శాతం సాగు విస్తీర్ణం తగ్గింది. గత ఏడాది 1.54 లక్షల ఎకరాల్లో పెసర సాగు చేయగా, ఈ ఏడాది ఇప్పటికి 0.69 లక్షల ఎకరాల్లో విత్తారు. అంటే 55 శాతం సాగు విస్తీర్ణం తగ్గింది. కర్ణాటక ఈశాన్య ప్రాంతం, మహారాష్ట్రలో కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. మహారాష్ట్ర లోని లాతూరు, సోలాపూర్, తెలంగాణ రాష్ట్రంలో బఠానీ పండిస్తారు. లాతూరులో కందిసాగు ఇంకా ప్రారంభం కాలేదు. కర్ణాటకలోని కలబుర్గిలో కొన్ని ప్రాంతాల్లో కొన్ని వారాల క్రితం వర్షాలు పడడంతో పెసర సాగు ప్రారంభించారు. అయితే నాటిన విత్తనాలు నిలదొక్కుకోడానికి వర్షాలు అవసరం. పప్పుధాన్యాలు ప్రధానంగా పండించే మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కంది, మినుము, వంటి పంటల సాగు జులై మధ్య వరకు చేపట్టినా, పంట చేతికి వచ్చేసరికి చాలా ఆలస్యమవుతుందని రైతులు చెబుతున్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు

## స్పష్టం చేసిన సీపీ సజ్జనార్

హైద్రాబాద్ జూన్ 19 :రాష్ట్రంలో సోమవారం నుంచి విద్యార్థులు బడి బాట పట్టారు. చిన్నారులు సంక్షేమంగా, సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే స్కూల్? బస్సులు, ఆటోల ఫిట్?నెస్ పరీక్షలూ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మైనర్లు డ్రైవింగ్ చేయడం, డ్రగ్స్? వినియోగించడం వంటి అంశాల పట్ల విద్యాసంస్థలను హైదరాబాద్? సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు నగరంలోని పలు స్కూల్ యాజమాన్యాలతో కలిసి పలు కీలక విషయాలపై ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు.

ఆ పరిస్థితి తీసుకురావద్దు :

మైనర్లు డ్రైవింగ్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని సీపీ సజ్జనార్? స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని విద్యాసంస్థల యాజమన్యాలకు రవీంద్రభారతిలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ర్యాష్‌డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్‌పై విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడేమైనర్లస్కూళ్లపేర్లను ప్రస్తావించేపరిస్థితి తీసుకురావొద్దంటూ హెచ్చరించారు.

పాఠశాలలు డీ మెరిట్? విధానాన్ని పాటించాలి :

మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడే విద్యార్థుల వివరాలను నేరుగా సంబంధిత పాఠశాలలకు పంపుతామని, వారి ప్రగతి పత్రాల్లో నెగెటివ్ మార్కింగ్ ఇచ్చేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కొందరు స్కూల్ బస్సు డ్రైవర్లు డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడుతున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులుండే బస్సులకు డ్రైవర్లుగా ఉంటున్న వారి విషయంలో యాజమాన్యాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తల్లిదండ్రులకూ కౌన్సెలింగ్ ఇవ్వాలి :

పాఠశాలల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రతి స్కూల్ విధిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, ట్రాఫిక్ మార్షల్స్ లేదా వాలంటీర్ల వ్యవస్థను తీసుకురావాలని యాజమాన్యాలకు సీపీ సజ్జనార్ సూచించారు. ఇక ప్రతిరోజూ స్కూల్ అసెంబ్లీలో విద్యారులకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్, డిజిటల్ అడిక్షన్, డ్రగ్స్ అనర్థాలపై ఉపాధ్యాయులు విధిగాఅవగాహనకల్పించాలన్నారు. పేరేంట్–టీచర్‌మీటింగ్స్?ద్వారాతల్లిదండ్రులకూ సామాజికసమస్యలపట్లఅవగాహన కల్పించాలన్నారు.

కోప్టా చట్టం అమలు చేస్తున్నాం :

అలాగే పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయించకుండా కోప్టా చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని, ఎక్కడైనా అమ్మకాలు జరిగితే వెంటనే అడ్డుకునేలా యాజమాన్యాలు కూడా బాధ్యత తీసుకోవాలని సజ్జనార్? స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ, జీహెచ్ఎంసీ కమిషనర్, రవాణా శాఖ కమిషనర్, పాఠశాలల యాజమాన్యాలు హాజరయ్యాయి. మంచి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత పాఠశాలల యాజమాన్యాలపై ఉంది. మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు సహించేది లేదు. పాఠశాలకు పిల్లలను తీసుకొచ్చే డ్రైవర్లపైనా స్కూల్ యాజమాన్యాలు దృష్టిపెట్టాలి. పిల్లల భద్రతను గాలికి వదిలేయొద్దు. డ్రంక్? అండ్? డ్రైవ్?లో డ్రైవర్లు దొరికితే విద్యాసంస్థల పేర్లు బయట పెట్టాల్సి వస్తుందన్నారు.

# నీట్ రీ-ఎగ్జామ్ అభ్యర్థులకు టీజీఎస్ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం

## సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి తగినన్ని బస్సుల ఏర్పాటు



### సంస్థ వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి గారి ఆదేశాల మేరకు, ఈ నెల 21వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించబోయే నీట్ (చీజుజు) రీ–ఎగ్జామ్‌కు హాజరయ్యే అభ్యర్థులకు టీజీఎస్‌ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి స్పష్టం చేశారు.

పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌ను చూపించి, తమ ఇళ్ల నుండి పరీక్షా కేంద్రాల వరకు, తిరిగి ఇంటికి చేరుకోవడానికి ఉచితంగా రాకపోకలు సాగించవచ్చని ఆయన తెలిపారు.

ఈ ప్రత్యేక ఉచిత ప్రయాణ సదుపాయం సంస్థకు చెందిన ఏసీ సర్వీసులు మినహాయించి అన్ని బస్సులలో అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు.

ఈ పరీక్షకు దాదాపు 73 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్న నేపథ్యంలో, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల మార్గాలలో తగినన్ని బస్సులను నడిపేందుకు ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

21 వ తేది మొదటి సర్వీసు నుంచి అర్ధరాత్రి (00.00) వరకు ఈ సదుపాయాన్ని అభ్యర్థులు వినియోగించుకోవచ్చని, ఏదైనా ఆటంకాలు ఎదురైనట్లయితే, టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్లు 040–2345 0033, 6815 3333 లలో సంప్రదించవచ్చంటూ ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షకు సకాలంలో చేరుకోవడానికి అభ్యర్థులు ప్లాన్ చేసుకోవాలని సూచిస్తూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరికీ సంస్థ తరఫున వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో

## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మెగా జాబ్ మేళా






నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:శుక్రవారంనాడు గాంధీభవన్లో రాజ్యసభ సభ్యులు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 100కు పైగా కంపెనీలు పాల్గొన్నాయి. మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న వెయ్యి మందికి పైగా ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ఈ ఉద్యోగాలలో ఐటి మరియు నాన్ ఐటి మరియు బ్యాంక్ మరియు ఫార్మా తదితర రంగాలలో ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. మరియు ఎవరైతే అర్హులై ఉండి జాబ్ పొందిన వాళ్లకి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్ మరియు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ గారు,NSUI రాష్ట్ర అధ్యక్షుడు వెంకట స్వామి మరియు పిసిసి సభ్యులు, యువజన కాంగ్రెస్,NSUI నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# ప్రమాదకరంగా క్యాట్ ఫిష్

మహబూబ్ నగర్, జూన్ 19 ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగించే క్యాట్‌ఫిష్ పెంపకంపై ప్రభుత్వ నిషేధం ఉన్నప్పటికీ వనపర్తి జిల్లాలో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. ఒక్క పెబ్బేరు మండలంలోనే 30కి పైగా అక్రమ చెరువులు వెలిసినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. వీటికి కుళ్లిన చికెన్ వేస్టేజీని ఆహారంగా వేస్తుండటంతో చుట్టుపక్కల పొలాలు దుర్వాసనతో నిండిపోతున్నాయి. తక్కువ ఖర్చుతో కోట్లు సంపాదించవచ్చుననే ఆశతో ఏపీకి చెందిన కొందరు వ్యాపారులు ఇక్కడ చేపలను పెంచి విజయవాడ, వైజాగ్, బెంగళూరులకు తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ముప్పు తెచ్చిపెడుతుందనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్యాట్‌ఫిష్ (ఆఫ్రికన్ మాగుర్) పెంపకంపై దేశవ్యాప్తంగా కఠినమైన నిషేధం విధించాయి. అయితే.. చట్టాల పట్ల ఏమాత్రం భయం లేకుండా, అధికారుల కళ్లు గప్పి వనపర్తి జిల్లాలో క్యాట్ ఫిష్ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాన్ని ఆసరాగా చేసుకుని.. కేవలం ఒక్క పెబ్బేరు మండలంలోనే 30కి పైగా క్యాట్‌ఫిష్ పెంపకం చెరువులను ఏర్పాటు చేశారు. దీంతో పాటు నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లోనూ ఈ రకమైన నిషేధిత చేపల చెరువులు జోరుగా సాగుతున్నాయి. గతంలో మత్స్యశాఖ అధికారులు నామమాత్రంగా కొన్ని చెరువులను ధ్వంసం చేసి చేతులు దులుపుకోవడంతో నిర్వాహకులు మళ్లీ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు.వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు, పెబ్బేరు మున్సిపాలిటీల పరిధిలోని చికెన్ సెంటర్ల నుంచి సేకరించే వ్యర్థాలను ఈ క్యాట్‌ఫిష్‌లకు ప్రధాన ఆహారంగా వాడుతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రం నుంచే ప్రతిరోజూ దాదాపు 15 మెట్రిక్ టన్నుల చికెన్ వ్యర్థాలను సేకరించేందుకు టెండర్లు దక్కించుకున్న వ్యాపారులు, ఆ చెత్తను మున్సిపల్ యార్డులకు తరలించకుండా ఈ అక్రమ పెంపకందారులకు అమ్మేస్తున్నారు. సాధారణ దాణా కంటే ఈ కుళ్లిన మాంసాన్ని తినడం వల్ల క్యాట్‌ఫిష్‌లు చాలా తక్కువ కాలంలోనే ఊహించని విధంగా బరువు పెరుగుతాయి. ఇతర రకాల చేపలేవీ ఈ మాంస వ్యర్థాలను ముట్టవు. అయితే.. టన్నుల కొద్దీ చికెన్ వ్యర్థాలను చెరువుల వద్ద కుప్పలుగా వేస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాలు నరకప్రాయంగా మారుతున్నాయి. తీవ్రమైన దుర్వాసనతో ఊపిరి పీల్చుకోలేకపోతున్నామని, పంట పొలాల్లో పనులు చేసుకోలేకపోతున్నామని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ దందాను నడిపిస్తోంది

# సామాజిక చైతన్యానికి ఒక శక్తివంతమైన సాధనంగా మారిన సోషల్ మీడియా

## యువతపై సోషల్ మీడియా విశేష ప్రభావం

హైద్రాబాద్ జూన్ 19; 21వ శతాబ్దంలో సమాచార సాంకేతిక రంగం విపరీతంగా అభివృద్ధి చెందడంతో సామాజిక చైతన్యానికి ఒక శక్తివంతమైన సాధనంగా మారింది సోషల్ మీడియా.దీనితో ప్రపంచం ఒక కుగ్రామంగా మారిపోయింది. ఈ మార్పులో సోషల్ మీడియా అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. ఒకప్పుడు వార్తలు తెలుసుకోవడానికి పత్రికలు, రేడియో, టెలివిజన్ వంటి సంప్రదాయ మాధ్యమాలపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ నేడు మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఎక్కడ ఏం జరుగుతుందో క్షణాల్లో తెలుసుకునే అవకాశం కలిగింది. ఫేస్బుక్, వాట్సాప్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలు ప్రజల జీవితంలో విడదీయరాని భాగంగా మారాయి. అయితే సోషల్ మీడియా సమాజానికి వరమా, శాపమా అనే చర్చ నిరంతరం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా ఇది సామాజిక చైతన్యాన్ని పెంచుతున్నదా? లేక సమాజంలో విభేదాలు, విద్వేషాలు పెంచడానికి కారణమవుతున్నదా? అనే ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది.

సోషల్ మీడియా సామాజిక చైతన్యానికి ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. గతంలో ప్రజలకు తెలియని అనేక సామాజిక సమస్యలు ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయి. ఎక్కడైనా అన్యాయం జరిగినా, అవినీతి జరిగినా, ప్రజల హక్కులు తీఎ ఉల్లంఘించబడినా క్షణాల్లో లక్షల మందికి సమాచారం చేరుతోంది. దీంతో ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి సోషల్ మీడియా మంచి వేదికగా నిలిచింది. ఒకప్పుడు ప్రధాన మీడియా ప్రాధాన్యం ఇవ్వని అంశాలు కూడా సోషల్ మీడియా ద్వారా దేశవ్యాప్తంగా చర్చకు వస్తున్నాయి.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడంలో కూడా సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. ప్రభుత్వ విధానాలు, చట్టాలు, ప్రజా సమస్యలపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. అనేక సందర్భాల్లో ప్రజల స్పందనను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు నిర్ణయాలు మార్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. సామాజిక ఉద్యమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, హక్కుల సాధన కోసం జరిగే పోరాటాలు సోషల్ మీడియా ద్వారా మరింత బలపడుతున్నాయి. ఒక ప్రాంతంలో ప్రారంభమైన ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందడానికి సోషల్ మీడియా ప్రధాన




కారణంగా నిలుస్తోంది.

సోషల్ మీడియాకు మరో ముఖం కూడా ఉంది. అదే దుర్వినియోగం. తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు, వదంతులు సోషల్ మీడియా ద్వారా వేగంగా వ్యాపిస్తున్నాయి. ఏ సమాచారం నిజమో, ఏది అబద్ధమో తెలుసు కోవడం సాధారణ ప్రజలకు కష్టంగా మారుతోంది. కొందరు వ్యక్తులు, సంస్థలు లేదా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే సమాచా రాన్ని ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేస్తున్నారు. దీనివల్ల సమాజంలో గందరగోళం ఏర్పడటమే కాకుండా కొన్నిసార్లు హింసాత్మక సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి కుల, మత, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టడంలో కూడా సోషల్ మీడియా కొంతమేర ప్రతికూల పాత్ర పోషిస్తోంది. ద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు సమాజంలో సామరస్యాన్ని దెబ్బ తీస్తున్నాయి. ఒక చిన్న సంఘటనను వక్రీకరించి ప్రచారం చేయడం వల్ల పెద్ద ఎత్తున ఉద్రిక్తతలు ఏర్పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా యువతపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. సమాచారాన్ని పొందడానికి ఉపయోగపడుతున్నప్పటికీ, అధిక వినియోగం వ్యసనంగా మారుతోంది. గంటల తరబడి మొబైల్ ఫోన్లలో గడపడం వల్ల చదువులు, ఉద్యోగాలు, కుటుంబ సంబంధాలు దెబ్బతింటున్నాయి. ఇతరుల జీవితాలతో తమ జీవితాలను పోల్చుకొని నిరాశకు గురయ్యే పరిస్థితులు కూడా పెరుగుతున్నాయి. మానసిక ఆరోగ్య సమస్యలు, ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలకు కూడా సోషల్ మీడియా అధిక వినియోగం ఒక కారణంగా మారుతోందని జు నిపుణులు చెబుతున్నారు.

అయితే రాజకీయ రంగంలో సోషల్ మీడియా ప్రభావం అత్యంత ఎక్కువగా ఉంది. రాజకీయ పార్టీలు ప్రజలకు చేరువ కావడానికి దీనిని కొన్నిసార్లు వాస్తవ చర్చల కంటే ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు, ద్వేషపూరిత వ్యాఖ్యలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో విభేదాలను శత్రుత్వంగా మార్చే ధోరణి పెరుగుతోంది. ఇది ప్రజాస్వామ్య విలువలకు కూడా సవాలుగా మారుతోంది. సోషల్ మీడియా మంచిదా చెడ్డదా అనే ప్రశ్నకు ఒకే సమాధానం ఉండదు. అది పూర్తిగా దానిని ఉపయోగించే వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది. కత్తితో పండును కోయవచ్చు, అదే కత్తితో హాని కూడా చేయవచ్చు. అలాగే సోషల్ మీడియా ద్వారా జ్ఞానాన్ని పంచవచ్చు, సమాజాన్ని చైతన్యవంతం చేయవచ్చు. అదే సమయంలో అసత్యాలు, విద్వేషాలు కూడా వ్యాప్తి చేయవచ్చు. కాబట్టి సమస్య వేదికలో కాదు, దాని వినియోగంలో ఉంది.

ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించడం అత్యంత అవసరం. ఏ సమాచారాన్ని అయినా నమ్మే ముందు దాని నిజానిజాలను పరిశీలించాలి. ద్వేషపూరిత ప్రచారాలకు దూరంగా ఉండాలి. సమాజంలో ఐక్యత, సామరస్యం, అవగాహన పెంచే సందేశాలను ప్రోత్సహించాలి. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను జ్ఞానార్జన, వ్యక్తిత్వ వికాసం, సామాజిక చైతన్యం కోసం ఉపయోగించాలి.

మొత్తంగా చూస్తే సోషల్ మీడియా ఒక శక్తివంతమైన సాధనం. అది సామాజిక చైతన్యానికి గొప్ప వేదికగా మారగలదు. అదే సమయంలో దుర్వినియోగం చేస్తే సమాజంలో విభేదాలు, విద్వేషాలు పెంచే ప్రమాదం కూడా ఉంది. సోషల్ మీడియాను బాధ్యతతో, వివేకంతో వినియోగించినప్పుడే అది సమాజ పురోగతికి దోహదపడే సాధనంగా నిలుస్తుంది.

వ్యాసకర్త
బూర్గుపల్లి కృష్ణ యాదవ్

## నీట్ రీ-ఎగ్జామ్‌కు లైన్ క్లియర్- పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూ డిల్లి జూన్ 19 ; వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్? రీ ఎగ్జామ్?కు లైన్? క్లియర్? అయ్యింది. ఈ పరీక్షను నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జూన్ 21న జరగబోయే రీ ఎగ్జామ్? యథాతథంగా కొనసాగుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇటీవల పరీక్ష నిలిపివేయాలంటూ కొందరు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు నిరాకరించింది. పిటిషన్లను అత్యవసరంగా విచారణ జరపాలంటూ అభ్యర్థుల తరఫు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసం దాన్ని తోసిపుచ్చింది. నీట్‌కు సంబంధించిన అన్నీ పిటిషన్లు జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం ముందుకు వెళ్లాయని వీటిని కూడా ఆ ధర్మాసనమే విచారిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు వేసిన పిటిషన్లలో అత్యవసర పరిస్థితి లేదని ఆయన తేల్చిచెప్పారు. పేపర్ లీకేజీ, అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో సమస్యలు ఉన్నాయన్న పిటిషన్లను ఈ మేరకు సుప్రీంకోర్టు

## కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పాన్ షాపులపై పోలీసుల ఏకకాల తనిఖీలు

కరీంనగర్  మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శుక్రవారం కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యాసంస్థల పరిసరాల్లో ఉన్న పాన్ షాపులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఏకకాలంలో మెరుపు దాడులు చేపట్టారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 99 పాన్ షాపులను పరిశీలించగా, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు తదితర వస్తువులను విక్రయిస్తున్న వారిపై తనిఖీల సందర్భంగా పోలీసు స్టేషన్ల వారీగా, కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసులు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 కేసులు, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు, హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు, కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసులు, వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు నమోదు చేశారు. మొత్తం 99 పాన్ షాపులను తనిఖీ చేసి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు విక్రయిస్తున్న వారిపై 52 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

# బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతి మంజూరు

## 83 ఎకరాల భూమిని కేటాయింపు



న్యూ డిల్లి జూన్19;బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు  రక్షణ శాఖ సంబంధించి 83 ఎకరాల భూమిని మంజూరు చేసింది. 83 ఎకరాల రక్షణ శాఖకు సంబంధించిన భూముల్లో మూసీ ప్రాజెక్టుకు అనుమతిచ్చింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధిలోని రూ.533 కోట్ల విలువైన భూముల బదలాయింపునకు ఓకే చెప్పింది. అయితే మరోచోట రూ.533 కోట్ల విలువైన భూములు ఇవ్వాలని ప్రభుత్వానికి షరతు విధించింది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్?నాథ్? సింగ్, భారత ఆర్మీకి ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భూముల బదలాయింపు కీలక మైలు రాయి అని అభివర్ణించారు.

:ముమ్మరంగా భూసేకరణ ప్రక్రియ :

మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనుంది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అక్కడున్న రక్షణ భూములు ఇవ్వాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడుతున్నామని ఆయనకు వివరించారు. అందుకోసం అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కొద్దిరోజుల క్రితం కోరారు.

జాతీయ సమైక్యత, గాంధీ విలువలకు సంకేతంగా చేపడుతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ పరంగా చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో మహాత్ముడి సిద్ధాంతాలను ప్రచారం చేసే విజ్ఞాన కేంద్రం, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మించనున్నారు. ఇందుకు రక్షణ శాఖ భూములు కూడా అవసరమైనందు వల్ల కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. తాజాగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతి మంజూరు చేయడంతో పనులు ముందుకు సాగనున్నాయ. మరోవైపు ఈ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రక్రియను అధికారులు ముమ్మరం చేశారు.

గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు భూసేకరణ ప్రక్రియ ముమ్మరం - 4 డిమాండ్లతో భూములిచ్చేందుకు రైతుల అంగీకారం

## భార్య మీద అనుమానం ఆమె పట్ల అత్యంత దారుణంగా ప్రవర్తించిన భర్త



చత్తీస్‌గఢ్ జూన్ 19;భార్య మీద అనుమానం పెంచుకున్న ఓ భర్త ఆమె పట్ల అత్యంత దారుణంగా ప్రవర్తించాడు. బలవంతంగా ఆమెకు గుండు గీయించి, ఆపై ముఖానికి మసి పూశాడు. అంతటితో ఆగకుండా ఆమెపై పిల్లలతో మూత్రం పోయించి, అదే మూత్రాన్ని ఆమెతో బలవంతంగా తాగించే అమానుష చర్యకు పాల్పడ్డాడు. జూన్?14న చత్తీస్?గఢ్?లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సమగ్రంగా,పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి  సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు,ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఏజెంట్లకు ఈ నెల 24వ తేదీలోగా శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని సూచించారు,కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25వ తేదీ నుంచి బిఎల్ ఓ లు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని తెలిపారు,అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించే వరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు,అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు,ఈ సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, షెడ్యూల్‌కు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు,ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, అన్ని స్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామని, జిల్లా స్థాయిలో కూడా మరో రెండు రోజుల్లో సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు,బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని, ఇంటింటి సర్వే సందర్భంగా బి ఎల్ ఓ లు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



# రేవంత్ ట్రాప్ లో కిషన్

హైదరాబాద్, జూన్ 19, తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిల మధ్య సాగుతున్న మాటల యుద్ధం కేవలం పైకి కనిపిస్తున్న రాజకీయ విమర్శ మాత్రమే కాదు.. దాని వెనుక అత్యంత వ్యూహాత్మకమైన, లోతైన పొలిటికల్ అండ్ డెవలప్‌మెంట్ మేనేజ్‌మెంట్ దాగుంది. కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా, రాష్ట్రంలో బీజేపీకి పెద్ద దిక్కుగా ఉన్న కిషన్ రెడ్డిని రేవంత్ రెడ్డి పదే పదే టార్గెట్ చేయడం, ఆయనపై బీఆర్ఎస్ ముద్ర వేయడం వెనుక సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్ ప్రకారం అడుగులు వేస్తున్నారు. సాంకేతికంగా చూస్తే కిషన్ రెడ్డికి కేటీఆర్ మాట వినాల్సిన అవసరం అస్సలు లేదు. కిషన్ రెడ్డి దిల్లీలో కేంద్ర క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్నారు, పైగా రాష్ట్రంలో బీజేపీ గెలిస్తే సీఎం రేసులో ఉండే అత్యంత సీనియర్ నేత. అయినప్పటికీ, రేవంత్ రెడ్డి ఆయనను కేటీఆర్ చెప్పినట్లే ఆడుతున్నారు అని విమర్శించడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహం ఉంది. తెలంగాణలో బీఆర్ఎస్ బలహీనపడుతున్న తరుణంలో, కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదుగుతోంది. ఈ తరుణంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటేనని, వాటి మధ్య చీకటి ఒప్పందం ఉందనే భావనను ప్రజల్లో బలంగా నాటడం ద్వారా రెండు పార్టీలను ఒకే దెబ్బకు బలహీనపరచాలనేది రేవంత్ రెడ్డి పొలిటికల్ ప్లాన్. ఇక పరిపాలనా కోణంలో చూస్తే.. రేవంత్ రెడ్డి ఇక్కడ అత్యంత చాకచక్యంగా రివర్స్ సైకాలజీ ని ప్రయోగిస్తున్నారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెద్ద ప్రాజెక్టుల అనుమతులు కేవలం సామరస్యపూర్వక చర్చలతో రావడం లేదని రేవంత్ భావిస్తున్నారు. అందుకే, తెలంగాణకు చెందిన ఏకైక కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డి.. ఆయనే దిల్లీలో ఒత్తిడి తెచ్చి మన ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారు అని పబ్లిక్‌గా నిందలు వేస్తున్నారు. ఇలా చేయడం వల్ల కిషన్ రెడ్డి డిఫెన్స్‌లో పడతారు. తనపై పడ్డ తెలంగాణ ద్రోహి అనే నిందను తొలగించుకోవడానికి అయినా, కిషన్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకుని దిల్లీ పెద్దలతో మాట్లాడి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తీసుకురావాల్సిన పరిస్థితిని రేవంత్ కల్పిస్తున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రూ. 13,600 కోట్ల రీఫైనాన్సింగ్ లోన్, ఎన్‌ఓసీ వ్యవహారంలో ఈ వ్యూహం స్పష్టంగా కనిపించింది. మెట్రో ప్రాజెక్టు టేకోవర్ , లోన్ మంజూరులో కొన్ని సాంకేతిక ఇబ్బందులు, కేంద్ర-రాష్ట్రాల మధ్య నిబంధనల పేచీలు వచ్చాయి. అయితే రేవంత్ రెడ్డి ఆ సాంకేతిక సాకులను పక్కనపెట్టి.. కిషన్ రెడ్డి స్వయంగా కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌లను కలిసి ఈ లోన్ రాకుండా అడ్డుకున్నారని, దీని వెనుక కేటీఆర్ కుట్ర ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. దీనివల్ల సాంకేతిక లోపం కాస్తా, రాజకీయ వివాదంగా మారి.. కిషన్ రెడ్డి ఆ లోన్ క్లియర్ చేయించాల్సిన నైతిక ఒత్తిడిలోకి వెళ్లారు. ఈ మైండ్ గేమ్‌లో రేవంత్ రెడ్డి విన్-విన్ పొజిషన్‌లో ఉన్నారు. ఒకవేళ రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణల ఒత్తిడికి లొంగి, కిషన్ రెడ్డి దిల్లీలో మాట్లాడి మెట్రో లోన్ ఎన్‌ఓసీ లేదా నిధులు ఇప్పించారనుకోండి.. చూశారా, మేము నిలదీస్తేనే దిల్లీ దిగొచ్చింది, ప్రాజెక్టు సాధించాం అని కాంగ్రెస్ క్రెడిట్ కొట్టేస్తుంది. అలా కాకుండా కేంద్రం మొండికేసి లోన్ ఆపేస్తే.. బీజేపీ, బీఆర్ఎస్ కలిసే హైదరాబాద్ అభివృద్ధిని, మెట్రో విస్తరణను అడ్డుకున్నాయి అని రాబోయే ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పొలిటికల్ మైలేజ్ సాధించవచ్చు. ఎలా చూసినా కిషన్ రెడ్డిని రేవంత్ తన వ్యూహాత్మక పద్మవ్యూహంలో బంధించేశారు. కేవలం మెట్రో మాత్రమే కాదు.. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ నిధుల విషయంలోనూ రేవంత్ రెడ్డి ఇదే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ ను అద్భుతంగా చెప్పుకునే బీజేపీ నేతలు, హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని రేవంత్ ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కిషన్ రెడ్డిని విలన్‌గా చిత్రీకరించడం ద్వారా.. కేంద్రం నుంచి రావాల్సిన క్లియరెన్స్‌లను వేగవంతం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న అసలు దౌత్యం. రేవంత్ రెడ్డి విసురుతున్న ఈ పొలిటికల్ గూగ్లీలను తిప్పికొట్టడం కిషన్ రెడ్డికి అంత సులభం కావడం లేదు. కేవలం నేను అడ్డుకోలేదు.. ఇవన్నీ సాంకేతిక సమస్యలు అని ప్రెస్ మీట్లు పెట్టి వివరణ ఇచ్చుకోవడం వల్ల ప్రజల్లోకి పూర్తి స్పష్టత వెళ్లడం లేదు. రేవంత్ రెడ్డి ప్లాన్ నుంచి కిషన్ రెడ్డి బయటపడాలంటే.. మాటల సమాధానం కంటే చేతల సమాధానమే ముఖ్యం. కేంద్ర మంత్రిగా తనకున్న పవర్‌తో తెలంగాణకు రావాల్సిన మెట్రో అనుమతులు, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిధులను స్వయంగా దిల్లీ నుంచి తెచ్చి, రేవంత్ రెడ్డి కంటే ముందే తానే ప్రెస్ మీట్ పెట్టి ప్రకటించడం ద్వారానే కిషన్ రెడ్డి ఈ రాజకీయ చక్రబంధం నుంచి బయటపడగలరని అనుకోవచ్చు.

# బీఆర్ఎస్ అప్ డేటెడ్...

హైదరాబాద్, జూన్ 19, బీఆర్ఎస్ కోసం ఎన్నికల వ్యూహకర్తని నియమించుకోవాలన్న ప్రతిపాదన వచ్చిందా? ఆ విషయమై పార్టీలో గట్టి చర్చే జరిగిందా? సీనియర్ లీడర్స్ ఎలాంటి ప్రతిపాదన చేశారు? అందుకు కేసీఆర్ ఏమన్నారు? అందుసు సంబంధించి గులాబీ దళంలో జరుగుతున్న డిస్కషన్స్ ఏంటి? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకో రెండున్నరేళ్ళ సమయం ఉంది. ప్రతిపక్ష పార్టీలు ఇప్పట్నుంచే ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ఎలక్షన్ ప్లానింగ్ మొదలు పెట్టేశాయి. ఈ సందర్భంగానే ఎన్నికల వ్యూహకర్తల ప్రస్తావన ఆసక్తికరంగా మారింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లో ఈ విషయమై హాట్ హాట్ చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని పట్టు మీదున్న గులాబీ పార్టీ అందుకు తగ్గట్టుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే ట్రెండ్‌కు తగ్గట్టు పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఒక కీలకమైన వ్యూహకర్తను నియమించుకోవడానికి ప్లాన్ చేశారట సీనియర్స్, ముఖ్య నాయకులు అంతా కలిసి. ముందు వాళ్ళలో వాళ్లు మాట్లాడుకుని ఒక అవగాహనకు వచ్చి.. ఫైనల్‌గా ఇదే విషయాన్ని అధినేత కేసిఆర్ దృష్టికి తీసుకెళ్ళగా ఆయన ఆ ప్రతిపాదనను తిరస్కరించినట్టు తెలుస్తోంది. వాళ్ళు మనకు మించిన వ్యూహకర్తలా అని అన్నట్టు చెప్పుకుంటున్నారు. పార్టీ నేతల ప్రతిపాదనను కేసీఆర్ తిరస్కరించడానికి రెండు ప్రధాన కారణాలు ఉన్నట్టు చెబుతున్నారు పార్టీ నేతలు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పోరాటం చేయడం, ఆ తర్వాత పదేళ్లు అధికారంలో ఉండటంతో పాటు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ రాజకీయాల్లోకి కూడా వెళ్ళేలా ప్లాన్ చేశారు కేసీఆర్. వివిధ రాష్ట్రాల్లో పార్టీని విస్తరించడంతోపాటు కేంద్రంలో అధికారం దిశగా పావులు కదిపారాయన. అంత కీలకమైన అలాంటి సమయంలోనే ఎలాంటి వ్యూహకర్తని పెట్టుకోలేదు, ఇప్పుడు మనం వ్యూహకర్తని అంటూ నియమించుకుంటే ఇక ఏదీ మన చేతిలో ఉండదు, పార్టీ మొత్తం వాళ్ళు చెప్పినట్టే నడవాల్సి ఉంటుంది. పార్టీ చేసే కార్యక్రమాలు, పోరాటాల దగ్గర నుంచి ఎన్నికల ముందు సర్వేలు చేసి టికెట్లు ఇచ్చే వరకు ఏదీ మన చేతిలో ఉండదు. పూర్తి బాధ్యతలు స్ట్రాటజిస్ట్‌కు అప్పచెబితేనే వాళ్లు ఆ పని చేస్తారు. అలా ఏదీ మన చేతిలో లేనప్పుడు వాళ్లతో మనకు అవసరం లేదని అన్నట్టు తెలుస్తోంది. ఒక్కరితో మొదలైన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసే వరకు పోరాడడం, పదేళ్ల పాటు అధికారంలో ఉండే విధంగా వ్యూహాలు రూపొందించిన తాను కొత్తగా ఎవరో మరో వ్యక్తి వచ్చి చెబితే కార్యక్రమాలు చేయాలా అంటూకేసీఆర్ సున్నితంగా తిరస్కరించినట్టు చెబుతున్నారు. ఇక అధికారంలోకి రావడానికి రెండో అంశాన్ని కూడా కేసీఆర్ నేతలకు వివరించినట్టు తెలుస్తోంది. ఇప్పుడు పవర్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని,ఆ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, తాము అధికారంలో ఉన్నప్పుడు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను గుర్తు చేయడంలాంటి వాటితోనే తేలిగ్గా గెలుస్తామని చెప్పినట్టు తెలిసింది. అయితే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే? ప్రముఖ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కొన్ని రోజులపాటు సేవలు అందించారు. అప్పుడు పీకే చెప్పిన కార్యక్రమాలు నచ్చకపోవడంతో కేసీఆర్ ఆయన్ని దూరం పెట్టేశారట. అయితే అది బీఆర్ఎస్ అధికారంలో స్వింగ్ లో ఉన్న టైం అని, కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కోవాలంటే వ్యూహకర్త అవసరం అన్న వాదనని సీనియర్ నేతలు కొందరు సమర్థిస్తున్నారట.

మరికొంతమంది మాత్రం కేసీఆర్ లాంటి రాజకీయ ఉద్దండుడు గులాబీ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నప్పుడు మరొకరితో పనేముందని క్లారిటీగా చెబుతున్నారట. మొత్తం మీద ఎన్నికల వ్యూహకర్త విషయమై గులాబీ దళంలో గట్టి చర్చే జరుగుతోంది.

# రంగారెడ్డి జిల్లాలో రూ.87 కోట్ల విలువైన రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

### మహేశ్వరం, ఇబ్రాహీంపట్నం నియోజకవర్గాలకు మెరుగైన రహదారి అనుసంధానం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రాహీంపట్నం నియోజకవర్గాల్లో కేంద్ర రహదారి నిధి (CRF) ద్వారా చేపట్టిన సుమారు రూ. 87 కోట్ల విలువైన రోడ్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు.

కందుకూరు మండలం లేమూరు గ్రామంలో రూ. 38 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 14 కిలోమీటర్ల డబుల్ లేన్ రహదారి నిర్మాణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ



రహదారి లేమూరు నుంచి శ్రీశైలం జాతీయ రహదారి వరకు తిమ్మాపూర్, అగర్మియాగూడ మీదుగా నిర్మించబడనుంది.

అలాగే బేగంపేట గ్రామంలో రూ. 17 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 6.2 కిలోమీటర్ల డబుల్ లేన్ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ రహదారి బేగంపేట నుంచి ఎలిమినేడు వరకు మాదాపూర్ మీదుగా అభివృద్ధి చేయబడనుంది.

అనంతరం తిమ్మాపూర్ గ్రామంలో రూ. 30 కోట్ల వ్యయంతో నిర్మించిన 22 కిలోమీటర్ల రహదారిని మంత్రులు ప్రారంభించారు. ఈ రహదారి ఆర్‌సీఐ గేట్ నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు రావిర్యాల, కొంగరకలాన్, తిమ్మాపూర్, మాదాపూర్, గుమ్మడవల్లి, ఆకుల మైలారం గ్రామాల మీదుగా విస్తరించింది. ఈ రోడ్ల అభివృద్ధి పనుల ద్వారా మహేశ్వరం, ఇబ్రాహీంపట్నం నియోజకవర్గాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అనుసంధానం బలోపేతం కానుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల ప్రయాణ సౌలభ్యం, ప్రాంతీయ అభివృద్ధే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

# 'దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ'

### భావి భారత ప్రధానిగా చూడడమే ప్రజల ఆకాంక్ష

### మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి గారు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి.

తుంబూరు దయాకర్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు.

?ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పార్టీ ముఖ్య నాయకులు మద్ది వీరారెడ్డి, వెంకట్‌కృష్ణ, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, రవి, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్స్ ఆరెంపుల బద్రిసాయి, బొడ్డు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సి.బెళగల్, మండలంలోని సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్నూలు జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, అలాగే సోషల్ వెల్ఫేర్ అధికారి లీలావతి ఆదేశాల మేరకు సి.బెళగల్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ప్రవేశ ప్రక్రియను ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటివరకు ఈ హాస్టల్‌లో ఎనిమిదో తరగతి నుంచి పదవ తరగతి వరకు మాత్రమే విద్యార్థులకు వసతి కల్పించేవారని, అయితే 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు వసతి, విద్యా సౌకర్యాలు అందించనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హాస్టల్‌లో ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ఉచిత ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి ట్రంక్ పెట్టె, ప్లేట్లు, గ్లాసులు, కార్పెట్‌లు, బ్లాంకెట్లు, నెలవారీ క్లాస్‌మేట్ సౌకర్యం తదితర వసతులు కల్పించనున్నట్లు వార్డెన్ భాస్కర్ తెలిపారు.

# నంద్యాలలో తమ్ముళ్లు తగువలాట

కర్నూలు, జూన్ 19 నంద్యాల జిల్లాలోని సగానికిపైగా నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య నిత్యం వివాదాలు నడుస్తున్నాయి. నియోజకవర్గ వ్యవహారాలైనా, అధికారిక కార్యక్రమాలైనా, పార్టీ ప్రోగ్రామ్స్ అయినా సరే? రచ్చ జరక్కపోతే? ఆ కార్యక్రమం నిర్వహించిన ఫీల్ ఉండటం లేదని సొంత పార్టీలోనే సెటైర్స్ పడుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. తాజాగా జరిగిన నంద్యాల జిల్లా స్థాయి పార్టీ సమావేశాన్నే ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. ఆ సందర్భంగా వినిపించిన కోవర్ట్ వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. జిల్లా ఇన్చార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరైన ఈ సమావేశానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అటెండ్ అవలేదు. పైగా పార్టీలో కోవర్టులు ఉన్నారని ఆమె అనడం కలకలం రేపింది. జిల్లాకు చెందిన మంత్రులు ఫరూక్, బీసీ జనార్థన్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి వంటి నేతలంతా కార్యక్రమంలో పాల్గొన్నారు. కానీ? సమావేశానికి గైర్హాజరైన భూమా అఖిల బయట మీడియాతో చేసిన వ్యాఖ్యలు రచ్చకు దారితీశాయి. ఆ సమావేశంలో పాల్గొనకపోవడం సంతోషంగా ఉందని అన్నారామె. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలను పక్కనబెట్టి, కోవర్టులను ముందుకు తీసుకువచ్చి మాట్లాడించడం కార్యకర్తలకు ఆమోదయోగ్యం కాదని అన్న మాటలు ఎవర్ని ఉద్దేశించి అన్న చర్చలు నడుస్తున్నాయి.ఈ పరిస్థితిని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని కూడా హెచ్చరించారు అఖిలప్రియ. పార్టీలో ఒకవైపు కష్టపడే నాయకులు, కార్యకర్తలు ఉంటే మరోవైపు కోవర్టులు ఉన్నారని అన్నారు మాజీ మంత్రి. పార్టీ కోసం పని చేయని వ్యక్తులు స్టేజీలపైకి ఎక్కి మైకులు పట్టుకుని మాట్లాడటం సరికాదన్నారామె. పని చేసే వాళ్లు, చేయని వాళ్లు ఒకే వేదిక మీదికి వస్తే విలువ ఏముంటుందన్నది అఖిల క్వశ్చన్. రాయలసీమలోని అన్ని నియోజకవర్గాల్లో గ్రూప్ రాజకీయాలు ఉన్నాయని, ఈ పరిస్థితిని సరిదిద్దాలని అధిష్టానానికి సూచించారు. పార్టీ అధినాయకత్వం కోవర్టులను గుర్తించి తప్పక చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం ఉందంటూ ముక్తాయింపునిచ్చారు. దీంతో? మాజీ మంత్రి ఎవర్ని ఉద్దేశించి అంత తీవ్ర వ్యాఖ్యలు చేశారు? ఆమె టార్గెట్ ఎవరంటూ రకరకాల చర్చలు నడుస్తున్నాయి. వేదిక మీద మాజీ మంత్రితో విభేదించే నాయకులు పలువురు ఉండటంతో?వారిలో ఎవర్ని ఉద్దేశించి కోవర్ట్ వ్యాఖ్యలు చేశారన్నది ఆసక్తి కరంగా మారింది. ఆ విషయంలో ఎవరి విశ్లేషణలు వారికి ఉన్నా? ఎక్కువ మంది మాత్రం ఏవీ సుబ్బారెడ్డిని ఉద్దేశించే అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారట.అఖిలకు , ఏవీకి మధ్య విబేధాలు, వివాదాలు, కొట్లాటలు, కేసుల గురించి అందరికీ తెలిసిందే. ఆయన పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ ఏ ప్రోటోకాల్ ప్రకారం ఆయన్ని వేదికపై మొదటి వరుసలో కూర్చోబెట్టారంటూ టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితను ప్రశ్నించినట్టు తెలిసింది. పార్టీ పంపిన జాబితాలో ఆయన పేరు వుందని, అందుకే కార్యక్రమానికి, వేదికపైకి పిలిచామని చెప్పారట చరిత. అటు ఇన్చార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా సమావేశంలో మాట్లాడుతూ పార్టీ గ్రూపు రాజకీయాలను ప్రస్తావించారు. అందరిని కలుపుకొని వెళ్లాలని, గ్రూపు రాజకీయాలు పెట్టుకుంటే పార్టీతో పాటు వ్యక్తిగతంగా మీరు కూడా నష్టపోతారని అన్నట్టు తెలిసింది. ఆ సంగతి ఎలాఉన్నా? అఖిల ప్రియ కోవర్ట్ వ్యాఖ్యల చుట్టూనే ఎక్కువ డిస్కషన్ నడుస్తోంది. ఏవీ సుబ్బారెడ్డి అంతలా ఏం చేశారంటూ క్వశ్చన్ మార్క్ ఫేస్‌లు పెడుతున్నారట చాలామంది నేతలు. కొద్ది రోజుల క్రితమే మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మంత్రి ఫరూక్‌పై ఆటో నగర్ విషయంలో సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. ఇపుడు భూమా అఖిల ఏవీ సుబ్బారెడ్డిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానంటున్నారు. ఈ రకంగా మొత్తమ్మీద నంద్యాల టీడీపీలో వరుస వివాదాలు పెరుగుతుండగా?.. అధిష్టానం ఎలా డీల్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# కాకినాడ పామాయిల్ తోటలో మిస్టరీ!

## రెండేళ్ల జ్ఞానేశ్వరి ఏమైంది? ఆ 35 నిమిషాల్లో ఏం జరిగింది?

కాకినాడ, జూన్ 19 నిశ్శబ్దంగా ఉన్న ఆ పామాయిల్ తోటలు ఇప్పుడు ఒక తీరని వేదనను, అంతుచిక్కని మిస్టరీకి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. కన్నవారి కళ్ల ముందే ఆడుకుంటూ కనిపించకుండా పోయిన రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి ఉదంతం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. కేవలం 35 నిమిషాల గ్యాప్‌లో ఆ పసిపాప ఎటు వెళ్లింది. ప్రాణ స్నేహితుడిలా వెంట వెళ్లిన పెంపుడు కుక్క మౌనంగా తిరిగి వచ్చి ప్రాణాలు ఎందుకు వదిలింది? అనే ప్రశ్నలకు సమాధానాలు చిక్కడం లేదు. కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్. అగ్రహారంలో జూన్ 6న మొదలైన ఈ అన్వేషణ... నేటికి ఓ కొలిక్కి రావడం లేదు. డ్రోన్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, వందలాది మంది పోలీసులు రంగంలోకి దిగినా ఫలితం శూన్యం. ఈ క్రమంలో పోలీసులు చేస్తున్న ఒక వింత ప్రయోగం ఇప్పుడు అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. పాపను అడవి జంతువులు ఏమైనా తీసుకెళ్లాయా అనే కోణంలో మాంసం నింపిన బొమ్మలతో ఆపరేషన్ మొదలు పెట్టారు. జూన్ 6వ తేదీన తల్లిదండ్రులు గణేష్, భవానితో కలిసి పామాయిల్ తోటకు వెళ్లింది చిన్నారి జ్ఞానేశ్వరి. తల్లిదండ్రుల మధ్య జరిగిన సమన్వయలోపం కారణంగా ఆ పసిపాప ఒంటరిగా మిగిలిపోయింది. పోలీసులు నిర్ధారించిన దాని ప్రకారం సరిగ్గా 35 నిమిషాల వ్యవధిలో బాలిక మాయమైంది. సమాచారం అందిన వెంటనే యంత్రాంగం అలెర్ట్ అయినప్పటికీ, ఆ దట్టమైన తోటల్లో పాప ఆచూకీ దొరకలేదు. ఈ కేసులో అత్యంత విషాదకరమైన, మిస్టరీగా మారిన అంశం వారి పెంపుడు కుక్క. పాపా వెంట వెళ్లిన ఈ కుక్క జూన్ 9న ఒంటరిగానే ఇంటికి చేరింది. ఇంటికి వచ్చినప్పటి నుంచి ఆహారం తీసుకోకుండా వింతగా ప్రవర్తించింది. దీనికి జీపీఎస్ ట్రాకర్ అమర్చి పాపా ఎక్కడ ఉందో కనుగొనే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. సుమారు 80 కిలోమీటర్లు ఆ తోటల చుట్టూ తిరిగి ఆ కుక్క, చివరకు జూన్ 13న మరణించింది. వైరల్ ఇన్ఫెక్షన్ లేదా నాలుగు రోజులు ఆహారం లేకపోవడం వల్ల అది చనిపోయి ఉంటుందని భావించారు. పాపను అడవి జంతువులు ఏమైనా ఎత్తుకెళ్లాయా అన్న అనుమానంతో అధికారులు ఒక షాకింగ్ ఆపరేషన్ చేపట్టారు. తోటలో ఒక ఇనుప బోను ఏర్పాటు చేసి అందులో చిన్నారిని పోలిన రెండు బొమ్మలను ఉంచారు. ఆ బొమ్మల లోపల మాంసం ముక్కలను నింపి, జంతువులను ఆకర్షించేలా ప్లాన్ చేశారు. దీనికి తోడు చుట్టూ కెమెరా ట్రాప్లను పెట్టారు. వన్యమృగాల కదలికలను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. జ్ఞానేశ్వరి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతోపాటు అధునాతన డ్రోన్లతో తోటలను జల్లెడ పడుతున్నారు. అడవితోపాటు సమీపంలోని సంచార జాతుల పైన కూడా పోలీసులు నిఘా పెట్టారు.

డీఎస్పీ తిలక్ స్వయంగా ఈ ఆపరేషన్ పర్యవేక్షిస్తున్నారు. చిన్నారి ఆచూకీ తెలిపిన వారికి జిల్లా యంత్రాంగం లక్ష రూపాయల రివార్డు ప్రకటించింది.

ఇదే సమయంలో సోషల్ మీడియాలో వస్తున్న నెగెటివ్ వార్తలపై పోలీసులు సీరియస్ అయ్యారు. అవాస్తవాలు ప్రచారం చేస్తే లీగల్‌గా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మిత్రపక్షాల మధ్య లొల్లి

అనంతపురం, జూన్ 19 శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో అధికార కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య పొలిటికల్ వార్ ఇప్పుడు తారస్థాయికి చేరింది. కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కోనేరు అభివృద్ధి పనులతో పాటు వివిధ ప్రభుత్వ పనుల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయంటూ బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి గళమెత్తడం స్థానికంగా తీవ్ర దుమారం రేపింది. అయితే, ఈ ఆరోపణలపై అధికారికంగా విచారణ జరిపించాల్సిన యంత్రాంగం కంటే.. స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలే ఎక్కువగా రియాక్ట్ అవుతూ కౌంటర్లకు దిగడం ఇక్కడ విచిత్రమైన వాతావరణాన్ని సృష్టిస్తోంది.నిజానికి, విష్ణువర్ధన్ రెడ్డి తన ప్రకటనల్లో ఎక్కడా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేరు గానీ, లేదా నిర్దిష్టంగా టీడీపీ నేతల పేర్లు గానీ ప్రస్తావించలేదు. కేవలం పనుల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మాత్రమే డిమాండ్ చేశారు. కానీ, ఎమ్మెల్యే అనుచరులు, టీడీపీ వర్గాలు ఈ ఆరోపణలు తమకే వర్తిస్తాయన్నట్లుగా ఫీలయ్యారు. అంతటితో ఆగకుండా, విష్ణువర్ధన్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారంటూ ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది. పనులు సవ్యంగా జరిగితే విచారణకు వెనుకాడాల్సిన అవసరం లేదని, కానీ ఇలా పోలీసులను ఆశ్రయించడం చూస్తుంటే ఏదో దాస్తున్నారనే అనుమానాలు పెరుగుతన్నాయంటున్నారు. కదిరి కూటమి రాజకీయాల్లో మరో విచిత్రమైన ట్రెండ్ నడుస్తోంది. స్థానికంగా ప్రజా సమస్యలపై, ఇతర అక్రమాలపై బీజేపీ నేతలు గొంతెత్తితే చాలు.. వారిపై వెంటనే వైసీపీ కోవర్ట్ అనే ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారని బీజేపీ నేతలంటున్నారు. నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే ఉన్నంత మాత్రాన, మిత్రపక్షంగా ఉన్న బీజేపీ అసలు ఏ కార్యక్రమాలు చేయకూడదా? ప్రజా పక్షాన నిలబడకూడదా? అని బీజేపీ క్యాడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కలిసి పోరాడి, ఇప్పుడు అధికారంలోకి రాగానే తమ ఉనికిని పూర్తిగా దెబ్బతీయాలని చూడటం ఏ రకమైన కూటమి ధర్మమని కమలదళం ప్రశ్నిస్తోంది.ఇటీవల జరిగిన కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు, రథోత్సవం వేళ కూడా ఈ ఇద్దరు నేతల మధ్య ఆధిపత్య పోరు రచ్చకెక్కింది. ఏటా సాంప్రదాయబద్ధంగా రథోత్సవంలో పాల్గొనే విష్ణువర్ధన్ రెడ్డిని కట్టడి చేసేందుకు ఎమ్మెల్యే కందికుంట పోలీసుల ద్వారా హౌస్ అరెస్ట్ చేయించారనే ఆరోపణలు వచ్చాయి. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే కదిరి వేదికగా టీడీపీ కార్యకర్తలకు.. కమలనాథులకు మధ్య ఇంత పెద్ద గ్యాప్ రావడం రాష్ట్ర కూటమి నేతలను కలవరపరుస్తోంది. వార్ ఇలాగే కొనసాగితే, అది కేవలం కదిరికే పరిమితం కాకుండా రాయలసీమ వ్యాప్తంగా కూటమి ఐక్యతను దెబ్బతీసే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కదిరి రాజకీయం ముందు ముందు ఏ మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

# కాపు నేతల్లో కాక...

రాజమండ్రి, జూన్ 19 రాజకీయాల్లో కొంతమంది పనితీరుతో రాణిస్తారు. మరికొందరు సెంటిమెంట్ రాజకీయాలు నడిపి రాణిస్తారు. రెండో కోణంలో రాణించారు జగన్మోహన్ రెడ్డి. వైయస్ రాజశేఖర్ రెడ్డి పై ఉన్న ప్రజాభిమానాన్ని తాను పొందగలిగారు. తండ్రి మాదిరిగా సంక్షేమ పథకాలు అందించి ప్రజల మనసు గెలవాలని చూసారు. కానీ ప్రజలు మాత్రం జగన్మోహన్ రెడ్డిలో రాజశేఖర్ రెడ్డిని చూసుకోలేదు. మహానేత కుమారుడిగా ఒక్కసారి మాత్రమే ఛాన్స్ ఇచ్చారు. రెండోసారి మాత్రం చాన్స్ ఇవ్వలేదు. అయితే రాజశేఖర్ రెడ్డి చేయలేనంతగా.. కులాలను, వర్గాలను విడదీసి వారి అభిమానాన్ని పొందాలనుకున్నారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఒక్కసారి మాత్రమే అందులో కూడా సక్సెస్ అయ్యారు. రెండోసారి విఫలమయ్యారు.ఏపీలో ఎవరు అధికారంలోకి రావాలన్నా ప్రధాన సామాజిక వర్గంగా ఉన్న కాపులు మద్దతు ఉండాల్సిందే. అయితే ఆ కాపులను 2019 ఎన్నికల్లో టర్న్ చేసుకోవడంలో సక్సెస్ అయ్యారు జగన్మోహన్ రెడ్డి. కాపు రిజర్వేషన్ ఉద్యమం ద్వారా భారీగా లబ్ధి పొందారు. ఇప్పుడు కూడా అటువంటి వ్యూహాలకు పదును పెడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి విజయానికి కాపులే కారణమని జగన్మోహన్ రెడ్డి గుర్తించారు. అందుకే వారిలో చీలిక తేవాలని చూస్తున్నారు. కాపుల వేళ్ళతో కాపులను పొడిచే సరికొత్త ప్రయోగం చేస్తున్నారు. కాపు ఓటు బ్యాంకును చీల్చడమే కూటమిని దెబ్బతీసే ఏకైక మార్గం అని బలంగా నమ్ముతున్నారు. గత ఎన్నికల్లో కాపులు ఆదరించని వైసీపీ కాపు నేతలు చాలామంది ఉన్నారు. వారిని ముందు పెట్టి ఇప్పుడు రాజకీయ క్రీడ మొదలుపెట్టారు.ఒక అంబటి రాంబాబు, పేర్ని నాని, తోట త్రిమూర్తులు, గుడివాడ అమర్నాథ్, కన్నబాబు, బొత్స సత్యనారాయణ.. ఇలాంటి వైసీపీ కాపు నేతలను ముందు పెట్టి కాపుల విషయంలో బలమైన ప్రచారానికి జగన్ స్క్రిప్ట్ సిద్ధం చేశారు. పవన్ కళ్యాణ్ రూపంలో కూటమిలో డిప్యూటీ సీఎం పదవి ఉన్న కాపులకు ఎటువంటి ప్రయోజనం లేదని ప్రచారం మొదలుపెట్టారు. కాపు సామాజిక వర్గానికి ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని.. చంద్రబాబు ప్రయోజనాల కోసమే పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని కోణంలో వ్యతిరేకతను నూరి పోయాలని చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ పై కాపు యువతలో, ఓటర్లలో అసంతృప్తిని పెంచగలిగితే.. ఆ ఓట్లు ఆటోమేటిక్గా తమ వైపు టర్న్ అవుతాయన్నది జగన్ ఆలోచన.అయితే జగన్మోహన్ రెడ్డి కాపు సామాజిక వర్గ ఆలోచనను తక్కువగా అంచనా వేస్తున్నారన్న విశ్లేషణ ఉంది. ఎందుకంటే 2014 నుంచి 2019 మధ్య కాపుల విషయంలో జగన్ అనుసరించిన వైఖరి తెలియంది కాదు. ముఖ్యంగా చంద్రబాబు సర్కార్ ఇచ్చిన ప్రయోజనాలను సైతం రద్దుచేసి కాపులను ఒక ఓటు అస్త్రంగా మార్చుకున్న వైనాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకున్నారు. పైగా ఇదే వైసిపి కాపు నేతలు కాపు సామాజిక వర్గం విషయంలో చేసిన ప్రకటనలు కూడా గుర్తున్నాయి కాపు సామాజిక వర్గానికి. తమ కళ్ళను తమ చేతితో పొడుచుకునేందుకు కాపులు సిద్ధంగా లేరు. తప్పకుండా జగన్ ప్రయత్నం వికటిస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# అనంతకు భారీగా పరిశ్రమలు

అనంతపురం జూన్ 19, ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులపై ఫోకస్ పెట్టింది. అది కూడా ఒక్క జిల్లాకు పరిమితం కాకుండా.. జిల్లాల వారీగా ఓ ప్లాన్ ప్రకారం పరిశ్రమలు, కంపెనీలను తీసుకొస్తోంది. ఇటీవల కాలంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు పరిశ్రమలు క్యూ కట్టాయి. పుట్టపర్తి, హిందూపురంతో పాటుగా అనంతపురం ప్రాంతాలకు భారీగా పెట్టుబడులు వచ్చాయి. పొరుగునే ఉన్న కర్ణాటకను కాదని ఏపీకి కంపెనీలు ఎందుకు వస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలు లేకుండా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికల్ని అమలు చేస్తోంది. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడి పరిస్థితులకు అనుకూలంగా పరిశ్రమలు, కంపెనీలను తీసుకొస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాకు ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లు, ఫార్మా పరిశ్రమలు వస్తున్నాయి. కోస్తా జిల్లాలలో సోలార్ ప్లాంట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమలు, పర్యాటక రంగ అనుబంధ హోటల్స్, పోర్టుల్ని అభివృద్ధి చేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో సోలార్ ప్లాంట్‌లు, డ్రోన్ సిటీ, డ్రోన్, ఏరోస్పేస్, డిఫెన్స్ క్లస్టర్లు, సెమీ కండక్టర్ పరిశ్రమల్ని తీసుకొస్తున్నారు. ముఖ్యంగా రాయలసీమలో కరువు జిల్లాగా పిలిచే ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఇప్పటికే ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు రాగా.. కొంతకాలంగా ఏరోస్పేస్, డిఫెన్స్ క్లస్టర్లు వస్తున్నాయి. పొరుగునే ఉన్న కర్ణాటకను కాదని పుట్టపర్తి, హిందూపురం సహా పలు కీలక ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయి.కర్ణాటకను కాదని ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఎన్నో అనుకూల అంశాలు ఉన్నాయి. ప్రధానంగా ఉమ్మడి అనంతపురం జిల్లా కర్ణాటకకు సరిహద్దులో ఉంది.. అక్కడితో పోలిస్తే అనంతపురం జిల్లాలో భూముల లభ్యత బావుంది. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ పాలసీతో పాటు అందిస్తున్న ప్రోత్సాహకాలు కూడా కలిసొస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను వేగంగా ఇవ్వడం ప్లస్ పాయింట్. బెంగళూరు ఎయిర్‌పోర్ట్ అనంతపురం జిల్లా సరిహద్దు నుంచి దగ్గరగా ఉంది.. కేవలం రెండు, మూడు గంటలు ప్రయాణం ఉంటుంది. బెంగళూరు ఎయిర్‌పోర్ట్ నుంచి హిందూపురం, పుట్టపర్తి జస్ట్ 2 గంటల్లో చేరుకోవచ్చు. అంతేకాదు పుట్టపర్తిలో ఎయిర్‌పోర్ట్ ఉండటం కూడా కలిసొస్తుంది.. ఇటు రోడ్డు, రైలు సౌకర్యాలు ఉండటం సానుకూలంగా మారింది. అందుకే పారిశ్రామికవేత్తలు పొరుగునే ఉన్న కర్ణాటక కాకుండా సమీపంలోనే ఉన్న అనంతపురం జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారని చెబుతున్నారు.ఏపీ ప్రభుత్వం ముందుగానే ఉమ్మడి అనంతపురం జిల్లాలో భూముల్ని గుర్తించి పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తోంది. అందుకే పారిశ్రామికవేత్తలు అనంతపురం జిల్లావైపు మొగ్గు చూపుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పరిశ్రమల కోసం వేల ఎకరాల ప్రభుత్వ, బంజరు భూముల్ని గుర్తించారు. పారిశ్రామిక అవసరాల కోసం ప్రభుత్వం లేపాక్షి, మడకశిర పరిసరాల్లో వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్‌ను సిద్ధం చేసింది. కర్ణాటకతో పోలిస్తే ఇక్కడ భూముల ధరలు చాలా తక్కువ కావడంతో అనంతపురం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారు. గతేడాది బెంగళూరులో ఉన్న ఐటీ కంపెనీ సీఈవో కష్టాలు చెప్పుకుంటూ ట్వీట్ చేశారు. మంత్రి లోకేష్ వెంటనే స్పందించి.. ఏపీకి రమ్మని ఆహ్వానించారు. ఆ తర్వాత మంత్రి లోకేష్ అనంతపురాన్ని కొత్త ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా పేర్కొన్నారు. ఏరోస్పేస్, ఇతర పరిశ్రమలకు ఏపీలో 8వేల ఎకరాల భూమి అందుబాటులో ఉందంటూ ఆహ్వానం పలికారు. లోకేష్ ఇచ్చిన పిలుపు కూడా పరిశ్రమల రాకకు ఓ కారణంగా చెప్పొచ్చు.ఇప్పటికే ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలు.. సోలార్, డ్రోన్ పరిశ్రమలు రాగా.. ఇటీవల కేంద్రం నుంచి వచ్చిన యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఈ ప్రాంతానికి మరింత బూస్టప్ ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాను ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా తయారు చేయాలని ప్లాన్ చేస్తోంది.. రాబోయే రోజుల్లో మరికొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. గతంలో ఉద్యోగాలు, ఉపాధి కోసం బెంగళూరు, కర్ణాటక వెళ్లిన జిల్లా ప్రజలకు.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసిన పరిశ్రమలు, కంపెనీలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. తాజాగా జిల్లాకు వరుసగా పరిశ్రమల రాకతో మరికొన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయంటున్నారు. ఇక జిల్లావాసులు ఉద్యోగం, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదంటున్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లా భారీ పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. పెనుకొండలో కియా మోటార్స్ కార్ల తయారీ ప్లాంట్ ఉంది. కియాకు అనుబంధంగా మరికొన్ని అంతర్జాతీయ విడిభాగాలు (స్పేర్ పార్ట్స్) కంపెనీలు ఏర్పాటయ్యాయి. రాప్తాడు దగ్గర రేమండ్ గ్రూప్ రూ. 1,200 కోట్ల పెట్టుబడితో ప్లాంట్లు ఏర్పాటు చేయబోతోంది. హిందూపురం, పెనుకొండ ప్రాంతంలో ప్రముఖ ఇన్నర్ వేర్ బ్రాండ్ అయిన జాకీ తయారీ యూనిట్ వచ్చింది. సరళా ఏవియేషన్ రూ. 1300 కోట్లతో ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్, ల్యాండింగ్ (వముఊఒ) విమానాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. అలాగే రక్షణ, విమాన పరికారల తయారీకి ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పార్క్ అభివృద్ధి చేయనున్నారు. గిన్‌ఫ్రా ప్రెసిషన్స్ రూ. 1,150 కోట్ల పెట్టుబడితో బైమాడ్యులర్ ఛార్జ్ సిస్టమ్స్ తయారీ యూనిట్‌ను తిమ్మసముద్రంలో ఏర్పాటు చేస్తోంది. అలాగే హిందూపురం ఇండస్ట్రియల్ ఏరియాలో ఆర్జాస్ స్టీల్ స్టీల్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. పుట్టపర్తి సమీపంలో ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ భారీ సెమీకండక్టర్ పరిశ్రమను ఏర్పాటు చేస్తోంది.పుట్టపర్తి సమీపంలో డ్రోన్, ఏరోస్పేస్, డిఫెన్స్ క్లస్టర్లు వస్తున్నాయి. గత నెలలోనే పుట్టపర్తిలో కేంద్ర ప్రభుత్వం ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమాన తయారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది. రూ. 15,803 కోట్లతో యుద్ధ విమాన తయారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఏపీ ప్రభుత్వం 600 ఎకరాలను కేటాయించింది. ఈ స్టెల్త్ యుద్ధ విమాన తయారీ ప్రాజెక్టు ద్వారా దాదాపు 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెబుతున్నారు. ఈ ప్రాంతంలో దాదాపు రూ. లక్ష కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. అనంతపురం జిల్లా రాబోయే రోజుల్లో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సంబంధించిన పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుందని చెబుతున్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్ లో అగ్ని ప్రమాదం

అనకాపల్లి ఎలమంచిలి మండలం రేగుపాలెం జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్ లో అగ్ని ప్రమాదం జరిగింది. తులసి ట్రావెల్స్ కు చెందిన ట్రావెల్ బస్సు భువనేశ్వర్ నుంచి చెన్నైకి వెళ్తుండగా రేగుపాలెం జంక్షన్ వద్ద అగ్ని ప్రమాదానికి గురైయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని ఫైర్ సిబ్బంది అనుమానిస్తున్నారు. బస్సులో నుంచి ప్రయాణికులు సురక్షితంగా దిగిపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## విజయ్ తో ఎండీఎంకే

చెన్నై, జూన్ 19, (న్యూస్ పల్స్) తమిళ నాడులో మళ్లీ కొత్త పొత్తు తెరపైకి రానుందా? డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం(ఎండీఎంకే) అధికార తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో జట్టుకట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇదే విషయం హాట్ టాపిక్ గా మారింది. ఎందుకంటే ఎండీఎంకే అధినేత వైకో, సీఎం విజయ్ తో భేటీ అయ్యారు. ఇటీవలే వైకో కుమారుడు, ఎండీఎంకే ఎంపీ దురై వైకో కూడా విజయ్‌తో సమావేశమైన సంగతి తెలిసిందే.దీంతో పొత్తు వుంటుందా?

# వైసీపీ ట్రాప్ లో చింతమనేని

ఏలూరు, జూన్ 19 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులను రెచ్చగొట్టి మాట్లాడించడం ఒక అలవాటైన విద్య. ఒక విషయాన్ని వివాదాస్పదం చేయడం కూడా ఆ పార్టీకి తెలిసినంతగా మరో పార్టీకి తెలియదు. ఇప్పుడు దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విషయంలో అలానే చేసింది ఆ పార్టీ. ఆయనను రెచ్చగొట్టి.. రహదారిపైకి వచ్చేలా చేసి.. దానిపై వ్యతిరేక ప్రచారం చేయించి.. రాజకీయ లబ్ధి పొందాలని చూసింది. అందులో కొంత వరకు సక్సెస్ అయ్యింది కూడా. చింతమనేని ప్రభాకర్ కు వ్యతిరేకంగా లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావు తో వైసిపి ఆడిన హైడ్రామా.. నిజంగా పక్కా పొలిటికల్ స్క్రీన్ తో చేసినదే. ప్రెస్మీట్లో లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావు చింతమనేని ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులకు విమర్శలు చేశారు. నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ.. చింతమనేని లో ఉన్న ఆగ్రహాన్ని బయటకు తీసేలా చేసి రెచ్చగొట్టారు. అనుకున్నది సాధించగలిగారు.దెందులూరు లో గెలిచారు చింతమనేని ప్రభాకర్ రావు వైసీపీ నేత కొఠారు అబ్బయ్య చౌదరిపై. సహజంగానే మాస్ ఇమేజ్ ఉంది చింతమనేని ప్రభాకర్ కు. దానిని దెబ్బతీసేందుకు టిడిపి ముసుగు వేసుకొని ఉన్న లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావును ఆశ్రయించారు. చింతమనేని ప్రభాకర్ ను ఆయనతో తిట్టించారు. చింతమనేని అనుచరులపై లేనిపోని ఆరోపణలు చేశారు. అంతటితో ఆగకుండా చింతమనేని కుటుంబ సభ్యులు, కుమార్తెలపై కూడా పరోక్ష వ్యాఖ్యలు చేసి ప్రభాకర్ లో ఉన్న ఆగ్రహాన్ని తట్టి లేపారు. ఈ మొత్తం ఒక పొలిటికల్ అజెండాగా సాగించారు అబ్బయ్య చౌదరి. లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావు అబ్బయ్య చౌదరితో కలిపి చేసిన రాజకీయాన్ని టిడిపి హై కమాండ్ సైతం గుర్తించింది. అందుకే ఆయనను పార్టీ నుంచి బహిష్కరించింది.మొన్నటి ఎన్నికల్లో దెందులూరు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు చింతమనేని ప్రభాకర్. ఓడిపోయిన అబ్బయ్య చౌదరి ఎలాగైనా నియోజకవర్గంలో నిలదొక్కుకోవాలని చూశారు. కూటమి ప్రభుత్వంతో పాటు చింతమనేని డిఫెన్స్ లో పడేయాలని ఒక లోతైన వ్యూహాన్ని రచించారు. చింతమనేని దెబ్బ కొట్టేందుకు ఆయనకు అత్యంత ఆప్తుడిగా ఉంటూ? లోగుట్లు తెలుసుకున్న ఈడుపుగంటి శ్రీనివాసరావు వాటిని అస్త్రంగా మలుచుకున్నారు. చింతమనేని ఆర్థిక మూలాలను, కుటుంబ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రెస్ మీట్ లు పెట్టడానికి వైసీపీ బ్యాక్ అండ్ సపోర్ట్ తీసుకున్నారు. అలా ఆడిన వ్యవహారంలో చింతమనేని చిక్కుకున్నారు. చింతమనేనిని మానసికంగా దెబ్బతీసేందుకు ఆయన కుటుంబ సభ్యులను సైతం వివాదాల్లోకి లాగారు. అబ్బయ్య చౌదరి తవ్విన గొయ్యిలో చింతమనేని ప్రభాకర్ ఆవేశంతో పడిపోయారు. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూపి వైసిపి ప్రచారాస్త్రంగా మార్చుకుంటుంది. కానీ వైసీపీతో చేతులు కలిపిన ఈడుపుగంటి శ్రీనివాసరావును టిడిపి హై కమాండ్ సస్పెండ్ చేసి కొంత దిద్దుబాటు చర్యలకు దిగింది.

## అక్రమంగా తరలిస్తున్న 100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంనీ పట్టుకున్న తుర్కపల్లి పోలీసులు




యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్న నేపథ్యంలో, తుర్కపల్లి పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు 18-06-2026 రోజున తుర్కపల్లి పరిధిలో తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) బియ్యాన్ని గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు ఆలేర్ పరిసర ప్రాంతాల నుండి పీడీఎస్ బియ్యాన్ని సేకరించి గజ్వేల్, సిద్దిపేట ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడైంది.

పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా అందులో సుమారు 100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కడపలో కళకళలాడుతున్న స్టేడియం

కడప, జూన్ 19,కడప క్రికెట్ స్టేడియానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాత్రి సమయంలో తీసిన కడప స్టేడియం ఏరియల్ వ్యూ వీడియో కూడా ఆకట్టుకుంటోంది. ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం దక్కడంతో.. కడప స్టేడియం గురించి అందరికీ తెలిసింది. ఇది దేశంలోనే అత్యంత అందమైన క్రికెట్ స్టేడియాల్లో ఒకటి అని చెబుతున్నారు. ఇంకా డెవలప్ చేసి, ఎక్కువ మంది ప్రేక్షకులు ప్రత్యక్షంగా మ్యాచ్ వీక్షించడానికి వీలుగా స్టేడియం కెపాసిటీని పెంచితే.. ఇక్కడ టెస్టులు, వన్డేలు నిర్వహించొచ్చని సూచిస్తున్నారు.'ఎప్పుడు ఈ రూట్లోనే వెళ్తుంటా.. కానీ ఈ స్టేడియం ఇంత బాగుంటుందని నాకు తెలీదు. ఏరియల్ వ్యూ చాలా బాగుంది' అని ఓ నెటిజన్ కామెంట్ చేశారు. ఈ స్టేడియం పక్కనే రైల్వే ట్రాక్ ఉంటుందని.. రైల్లో వెళ్తున్నప్పుడు ఈ ప్రదేశాన్ని చూడటం భలే ఉంటుందని మరో నెటిజన్ తన అనుభవాన్ని చెప్పుకొచ్చారు. అంతా బాగానే ఉంది కానీ.. వేసవిలో ఏపీలో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో కడప ఒకటి. ఎండా కాలం ఇక్కడ 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయి, అదొక్కటే కొంచెం ఇబ్బంది అని ఓ నెటిజన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.క్రికెట్‌కు సంబంధించిన అప్డేట్స్‌ను ఎప్పటికప్పుడు ఎక్స్ ద్వారా అందించే జాన్స్ అనే వ్యక్తి ' ఆంధ్రా ప్రీమియర్ లీగ్ వేదిక - కడప' అనే క్యాప్షన్‌తో పోస్టు చేసిన ఫొటోకు కొద్ది గంటల్లోనే 10 వేలకుపైగా లైకులు వచ్చాయి.ఈ క్రికెట్ స్టేడియం కడప నగరానికి 10 కిలోమీటర్ల దూరంలోని పుట్లంపల్లె ఏరియాలో ఉంది. వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఈ స్టేడియం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ స్టేడియం నిర్మాణానికి వైఎస్ ఫ్యామిలీ రూ. 50 లక్షలు విరాళం ఇచ్చిందని చెబుతారు. ఈ స్టేడియంను ఇటీవలే ఆధునికీకరించారు. కడప క్రికెట్ అసోసియేషన్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కలిసి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ కోసం కావాల్సిన వసతులను సిద్ధం చేశాయి. అద్భుతంగా తీర్చిదిద్దిన ఈ స్టేడియాన్ని జూన్ 17న ప్రారంభించారు.ప్రస్తుతం ఈ స్టేడియంలో 15 వేల మంది ప్రేక్షకులు కూర్చొని మ్యాచ్‌ను వీక్షించొచ్చు. ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు నిర్వహించేలా 85 గజాల బౌండరీ లైన్, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పిచ్‌లను రూపొందించారు. ఇక్కడ ఒక రెసిడెన్షియల్ క్రికెట్ అకాడమీ కూడా ఉంది.ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) విషయానికి వస్తే.. జూన్ 9న ప్రారంభమైన ఈ టోర్నీ ఈ నెలాఖరు వరకు జరగనుంది. మొదటి 11 మ్యాచ్‌లను విశాఖపట్నంలో నిర్వహించగా.. జూన్ 17-21 తేదీల మధ్య కడప స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతున్నాయి. జూన్ 24-30 తేదీల మధ్య లీగ్ మ్యాచ్‌లతోపాటు క్వాలిఫైయర్స్, ఎలిమినేటర్, ఫైనల్ మ్యాచ్‌లు మంగళగిరిలోనే జరుగుతాయి. ఈ లీగ్‌లో మొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నాయి.

## మహబూబాబాద్ లో దారుణం.. భార్య చేతిలో భర్త హతం..

మహబూబాబాదం కుటుంబ కలహాలు ఒకరి ప్రాణాన్ని బలితీసుకున్నాయి. క్షణికావేశంలో కట్టుకున్న భర్తనే కడతేర్చిందో భార్య. గూడూరు మండలం సోమ్లా తండాలో ఈ దారుణ సంఘటన వెలుగుచూసింది.

సోమ్లా తండాకు చెందిన బోడ లాలు, విజయ దంపతుల మధ్య గత కొంతకాలంగా కుటుంబ కలహాలు నడుస్తున్నాయి. భర్త లాలు ఉపాధి నిమిత్తం హైదరాబాద్లో కార్ డ్రైవర్గా పని చేస్తూ, వారానికి ఒకసారి ఇంటికి వచ్చి వెళ్తుండేవాడు.

ఈ క్రమంలోనే తండాలో జరిగిన ఒక వివాహ శుభకార్యానికి హాజరయ్యేందుకు లాలు గ్రామానికి వచ్చాడు. అయితే, అర్ధరాత్రి సమయంలో లాలు మద్యం తాగి ఇంటికి రావడంతో భార్యాభర్తల మధ్య మళ్లీ తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. ఈ ఘర్షణలో కోపోద్రేకురాలైన భార్య విజయ.. ఇంట్లో ఉన్న బండరాయితో భర్త లాలు తలపై బలంగా బాదింది.

దీంతో తలకు తీవ్ర గాయాలై లాలు అక్కడికక్కడే రక్తపు మడుగులో ప్రాణాలు విడిచాడు. భర్త చనిపోయాడని గ్రహించిన విజయ.. నేరుగా స్థానిక గూడూరు పోలీస్ స్టేషన్కు వెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయి, జరిగిన విషయాన్ని వివరించింది.

సమాచారం అందుకున్న గూడూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

మృతుడు లాలుకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. , ఘటనలో తండ్రి మరణించి, తల్లి జైలు పాలవడంతో ఆ పిల్లలు అనాథలుగా మారారు. కట్టుకున్న భర్త శవమై పడి ఉండటంతో సోమ్లా తండాలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పెద్దఎత్తున ప్రకృతి సేద్యం వైపు చూపు

తిరుపతి జూన్ 19, ఆంధ్రప్రదేశ్‌లో ఈసారి ఖరీఫ్ సీజన్‌పై ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ఐఎండీ హెచ్చరించింది. రైతులు పంటల సాగు విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఎల్‌నినో కారణంగా ప్రత్యేక వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో పంటల సాగు విధానంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పంటల మార్పిడికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సచివాలయంలో వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా రంగాలపై సమీక్ష నిర్వహించారు. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, వాణిజ్య, ఉద్యాన పంటల సాగుపై రైతులకు సూచనలు ఇవ్వాలని నిర్దేశించారు. రాష్ట్రంలోని రైతులు పెద్దఎత్తున ప్రకృతి సేద్యం వైపు మళ్లేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ ఎల్‌నినో ప్రభావంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు కీలక సూచనలు చేశారు. జిల్లాలవారీగా నేల స్వభావం, వర్షపాతం అంచనాలను పరిగణనలోకి తీసుకొని ప్రత్యేక పంటల ప్రణాళిక రూపొందించారు. రాయలసీమ జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా కనిపించే అవకాశం ఉందంటున్నారు. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, శ్రీసత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పత్తి, వేరుశనగ, కంది, ఆముదం, సజ్జలు, కొర్రలు, రాగుల్లాంటి పంటలు పండించాలని సూచిస్తున్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రత్యేకంగా వేరుశెనగ, కంది, ఆముదం లాంటి అంతరపంటల విధానాన్ని పాటిస్తే నష్టాలు తగ్గించుకోవచ్చని సలహాలు ఇస్తున్నారు.కోస్తాలోని తూర్పుగోదావరి, కాకినాడ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ప్రధాన పంటగా వరిని సాగు చేస్తారు. నీళ్లు అందుబాటులో ఉంటేదాన్ని బట్టి స్వర్ణ, ఎంటీయూ 1224, ఎంటీయూ 1318, బీపీటీ 5204 రకాలు సాగుచేయాలని సూచిస్తున్నారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో వరి, కంది, పెసర, మినుము, పత్తి, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేయాలని.. పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో కంది, పత్తి, వేరుశనగ పంటలు.. నెల్లూరు జిల్లాలో కంది, మినుము, అలసంద, పెసర, కొర్రలు, మేతజొన్న సాగు చేయాలంటున్నారు.ఉత్తరాంధ్ర జిల్లాల విషయానికి వస్తే.. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పోలవరం జిల్లాల్లో వరితో పాటుగా చిరుదాన్యాలైన మొక్కజొన్న, రాగులు, సామలు, కొర్రలు సాగు చేయాలంటున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో నేరుగా విత్తే వరితో పాటుగా పెసర, మినుము, నువ్వులు, రాగులు, సజ్జలు, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ లాంటి పంటలు సాగుచేయాలి. శాస్త్రవేత్తలు చేసిన సూచనల్ని స్థానికంగా ఉండే పరిస్థితుల్ని బట్టి పాటించాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వం చేసే సూచనల్ని కూడా పాటించాలి.

## ఏపీ కి వచ్చిన ఘరానా దొంగలు.... పోలీసులు అప్రమత్తం




మధ్యప్రదేశ్కు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా కదలికలపై ప్రకాశం, ఏలూరు జిల్లాల పోలీసులు అప్రమత్తమయ్యారు. ధార్ జిల్లాకు చెందిన నిందితుల ముఠా రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు సమాచారం అందడంతో పలు ప్రాంతాల్లో నిఘాను మరింత కట్టుదిట్టం చేశారు. చీరాలలో గతంలో చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్న ముఠాలతో ఈ గ్యాంగ్కు సంబంధాలు ఉండొచ్చన్న అనుమానంతో స్థానిక నేరస్థుల కదలికలపైనా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ చీరాల టూ టౌన్ సీఐ శశికుమార్ అనుమానితుల ఫొటోలతో పోస్టర్లను విడుదల చేశారు. పోస్టర్లలో ఉన్న వ్యక్తులు చోరీలు, దోపిడీ కేసుల్లో నిందితులని, వారి ఆచూకీ తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

పర్చూరులోనూ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పర్చూరు ఎస్ఐ పులి గోపి మాట్లాడుతూ, ధార్ గ్యాంగ్ కదలికలపై రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తత కొనసాగుతోందని తెలిపారు. ఏలూరు రైల్వే స్టేషన్ పరిసరాల్లో ముగ్గురు అనుమానితుల కదలికలు సీసీ కెమెరాల్లో నమోదైనట్లు చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతో ఈ ముఠా కదలికలను గుర్తించి నేరాలను అరికట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు

## గర్భిణీ చితాభస్మంలో బయటపడ్డ కత్తెర

### వైద్యుల నిర్లక్ష్యానికి తల్లి, బిడ్డ మృతిచెందిన ఘటనలో వెలుగులోకి కీలక అంశాలు

భద్రాద్రి కొత్తగూడెం వైద్యుల నిర్లక్ష్యానికి తల్లి, బిడ్డ మృతిచెందిన ఘటనలో వెలుగులోకి కీలక అంశాలు వెలుగుచూసాయి. గుండాల మండలం శంభూనిగూడెం గ్రామంలో వనజ(20) అనే గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నర్సు సాధారణ కాన్పు చేసింది. నర్సు అవగాహన రాహిత్యం వల్ల శిశువు అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్ర రక్తస్రావంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తల్లి మరణించింది.

అయితే తల్లీబిడ్డలకు కర్మకాండ నిర్వహించాక, తల్లి చితాభస్మం సేకరిస్తుండగా అందులో శస్త్ర చికిత్సకు వాడే కత్తెర బయటపడడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తల్లి, బిడ్డ ప్రాణాలు కోల్పోయారనేందుకు ఇదే నిదర్శనం అంటూ కుటుంబ సభ్యుల ఆగ్రహం వ్యక్తం చేసారు. మరోవైపు ఆసుపత్రిలో సాధారణ ప్రసవమే జరిగిందని, కత్తెర ఎలా వచ్చిందో తమకు తెలియదని వైద్యాధికారులు చెబుతున్నారు.

### ఘోర రోడ్డు ప్రమాదం..

### ఎదురెదురుగా ఢీకొట్టుకున్న రెండు మారుతి కార్లు ముగ్గురు మృతి, ముగ్గురికి గాయాలు

నల్గొండ పెద్దావూర మండలం, రామన్నగూడెంలో ఎదురెదురుగా రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నాగార్జున సాగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# తమిళనాడులో అప్పుల భారం
# ప్రతి చిన్నారిపై లక్షా 28 వేలు

చెన్నై, జూన్ 19, (న్యూస్ పల్స్)తమిళనాడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రాష్ట్రం తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆర్థిక మంత్రి మేరీ విల్సన్ ఈ పత్రంలో వెల్లడించారు. ఒకవైపు రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూనే, మరోవైపు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ రుణమాఫీని సీఎం విజయ్ ప్రకటించారు.రాష్ట్ర ఖజానా పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వివరిస్తూ ప్రభుత్వం పలు సంచలన గణాంకాలను బయటపెట్టింది:

భారీగా అప్పులు: రాష్ట్ర మొత్తం అప్పులు రికార్డు స్థాయిలో రూ.13.18 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇందులో డైరెక్ట్ (ప్రత్యక్ష) రుణాలే ఏకంగా రూ.10 లక్షల కోట్ల వరకు ఉన్నాయి.

రెట్టింపైన రుణాలు: ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని గత ఐదేళ్ల పాలనలోనే అప్పులు దాదాపు రెట్టింపయ్యాయి. డీఎంకే అధికారంలోకి రాకముందు రూ.4.8 లక్షల కోట్లుగా ఉన్న ప్రత్యక్ష రుణాలు, కేవలం ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లకు పైగా పెరిగాయి.

చిన్నారిపై భారం: అప్పుల పెరుగుదల కారణంగా.. ప్రస్తుతం తమిళనాడులో పుట్టే ప్రతి పిల్లాడి తలపై సగటున రూ.1.28 లక్షల రుణ భారం ఉంది.అభివృద్ధి శూన్యం: గత ఆరు దశాబ్దాల్లో చేసిన అప్పులకంటే ఈ ఐదేళ్లలోనే ఎక్కువ అప్పులు చేశారని, వాటిని మౌలిక సదుపాయాల కల్పనకు కాకుండా కేవలం రోజువారీ ఖర్చులకే వినియోగించారని ఆర్థిక మంత్రి మేరీ విల్సన్ తీవ్రంగా విమర్శించారు. బడ్జెటేతర రుణాలు, ప్రభుత్వ గ్యారంటీలు అన్నీ కలుపుకుంటేనే మొత్తం అప్పు రూ.13.18 లక్షల కోట్లకు చేరిందని ఆయన స్పష్టం చేశారు.

అన్నదాతలకు ఊరట

రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి విజయ్ రైతులకు భారీ ఊరటనిచ్చే నిర్ణయం తీసుకున్నారు. సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన కీలక సమావేశం అనంతరం రుణమాఫీని అధికారికంగా ప్రకటించారు. గతేడాది మే 1 నుంచి ఈ ఏడాది (2026) ఫిబ్రవరి 28 మధ్య సహకార బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతులకు ఈ మాఫీ వర్తిస్తుంది. వాస్తవానికి గత నెలలో రూ.50 వేల లోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే పలు రైతు సంఘాలు ముఖ్యమంత్రిని కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు ఆ పరిమితిని రూ.75 వేలకు పెంచుతూ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ రూ.75 వేల కంటే ఎక్కువ రుణం తీసుకున్న రైతులు ఉంటే, వారికి సైతం ఏకమొత్తంగా రూ.35 వేల వరకు రుణాన్ని మాఫీ చేస్తారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 14.43 లక్షల మంది రైతులుకు లబ్ధి చేకూరనుంది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై అదనంగా సుమారు రూ.5,932 కోట్ల భారం పడనుంది.

# 60 ఏళ్లలో ఆరు చీలికలు

ముంబై, జూన్ 19, (న్యూస్ పల్స్) శివసేన స్థాపించి 60 సంవత్సరాలు నిండబోతోంది. సరిగ్గా 60 వ వ్యవస్థాపక దినోత్సవం దగ్గరపడుతున్న వేళ పార్టీ చీలిక అనే ముప్పును తీవ్రంగా ఎదుర్కొంటోంది. తన వర్గ ప్రజా ప్రతినిధులను పదిలంగా వుంచుకోవడానికి ఉద్ధవ్ నానా కష్టాలూ పడుతున్నారు. 1966లో బాల్ థాకరే దీనిని స్థాపించినప్పటి నుండి, శివసేన తన దూకుడు హిందుత్వ, ప్రాంతీయ గుర్తింపు రాజకీయాలకు ప్రసిద్ధి చెందింది. కానీ అంతర్గత కలహాలు, అగ్ర నాయకుల నిష్క్రమణ పార్టీకి సవాల్ గా మారాయి.1991 నుండి 2022 వరకు శివసేన ప్రతి దశాబ్దంలోనూ భారీ ఎదురుదెబ్బలను ఎదుర్కొంది.

1991 ఛగన్ భుజ్ బల్ సారథ్యంలో తిరుగుబాటు?

1991 ఛగన్ భుజ్ బల్ సారథ్యంలో శివసేన అతిపెద్ద తిరుగుబాటును ఎదుర్కొంది. యన 17 మంది ఎమ్మెల్యేలతో కలిసి పార్టీని వీడి, శరద్ పవార్ వర్గంలో చేరారు. తర్వాతి కాలంలో, కాంగ్రెస్-ఎన్‌సీపీ ప్రభుత్వాలలో ఉప ముఖ్యమంత్రి మరియు హోం మంత్రి వంటి కీలక పదవులను ఆయన చేపట్టారు.ఆయన నిష్క్రమణ తర్వాత సంస్థాగతంగా పార్టీకి సవాల్ గా నిలిచింది.

1999 లో గణేష్ నాయక్?

నవీ ముంబైలో బలమైన పట్టు కలిగిన గణేష్ నాయక్, వ్యక్తిగత ఆశయాల కారణంగా శివసేనను వీడి ఎన్‌సీపీలో చేరారు. ఎన్‌సీపీలో దాదాపు రెండు దశాబ్దాల పాటు కొనసాగిన తర్వాత, 2019లో ఆయన బీజేపీలో చేరారు; ఇప్పటికీ నవీ ముంబై రాజకీయాల్లో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు.

2004: నారాయణ్ రాణే?

ఉద్ధవ్ థాకరేతో విభేదాల కారణంగా మాజీ ముఖ్యమంత్రి నారాయణ్ రాణే శివసేనను వీడారు. కాంగ్రెస్ మరియు తన సొంత పార్టీ అయిన 'స్వాభిమాన్ పార్టీ'లో కొంతకాలం కొనసాగిన తర్వాత, చివరకు ఆయన బీజేపీలో చేరారు. ప్రస్తుతం కొంకణ్ ప్రాంతంలో బీజేపీకి ఆయన ఒక బలమైన నాయకుడిగా ఉన్నారు.

2007 రాజ్ థాకరే?

ఇది నష్టం నేరుగా థాకరే కుటుంబానికే తగిలింది.బాల్ థాకరే క్రియాశీల రాజకీయాల నుండి తప్పుకుని, శివసేనను తన కుమారుడు ఉద్ధవ్ థాకరేకు అప్పగించడంతో, మేనల్లుడు రాజ్ థాకరే తిరుగుబాటు చేశారు. కుటుంబంలోని అంతర్గత విభేదాలు, ఉద్ధవ్ థాకరే పెరుగుతున్న ప్రాబల్యం పట్ల అసంతృప్తితో, రాజ్ థాకరే శివసేనను వీడి మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఓఔా)ను స్థాపించారు.ఆరంభంలో ఎన్నికలలో విజయం సాధించినప్పటికీ, పార్టీ తన రాజకీయ పట్టును నిలబెట్టుకోవడంలో విఫలమై, ప్రస్తుతం ఎన్నికల పరంగా నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. రాజ్ నిష్క్రమణను శివసేన కీలక బలాన్ని చీల్చిన సైద్ధాంతిక మరియు కుటుంబ విభేదంగా పరిగణించారు.

2022: ఏక్‌నాథ్ షిండే?.

ఏకనాథ్ షిండే కేవలం తిరుగుబాటే చేయలేదు. ఏకంగా పార్టీని చీల్చేశారు. శివసేనను రెండుగా చీల్చేశారు.2022లో ఏక్‌నాథ్ షిండే పార్టీని అధికారికంగా విభజించారు. అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలు షిండేతో కలిసి బయటకు వచ్చారు. గతంలో జరిగిన ఇలాంటి పరిణామాలన్నింటితో పోలిస్తే, షిండే తిరుగుబాటు ప్రభావం చాలా లోతైనదిగా ఉంది.ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేనను న్యాయపరమైన మరియు సంస్థాగత సంక్షోభంలోకి నెట్టివేసింది.తిరుగుబాటు ఉధృతంగా ఉన్న సమయంలో, షిండేతో పాటు 40 నుండి 46 మంది ఎమ్మెల్యేలు గౌహతిలో బస చేశారు. షిండే వర్గం బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా, అధికారిక శివసేనగా గుర్తింపు పొంది, పార్టీ పేరు మరియు 'విల్లు-బాణం' ఎన్నికల గుర్తును దక్కించుకుంది.

2026 లో

ఉద్ధవ్ థాకరేను వీడి ఏక్‌నాథ్ షిండే వైపు ఎంపీలు వెళ్లడం ద్వారా 2022 నాటి పరిస్థితులు పునరావృతమవుతాయా? లేక ఆ సంక్షోభాన్ని ఉద్ధవ్ థాకరే అడ్డుకోగలరా? వేచి చూడాల్సిందే

# దేశంలో కార్ టెక్నాలజీ
# రోడ్డు ప్రమాదాలకు చెక్...

ముంబై, జూన్ 19, (న్యూస్ పల్స్)భారతదేశంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆటోమొబైల్ రంగంలో మరో విప్లవాత్మక అడుగు వేసింది. రహదారులపై ప్రయాణించే వాహనాలు ఒకదానితో ఒకటి నేరుగా సమాచారాన్ని పంచుకునే సరికొత్త 'వాహనం-వాహనం కమ్యూనికేషన్' వ్యవస్థ అమలు చేసేందుకు సిద్ధమైంది. ఈ అత్యాధునిక టెక్నాలజీకి సంబంధించిన ముసాయిదా నిబంధనలను కేంద్రం తాజాగా విడుదల చేసింది.ఈ సాంకేతికత ద్వారా రోడ్డుపై వెళ్తున్న వాహనాలు ఒక ప్రత్యేకమైన రేడియో ఫ్రీక్వెన్సీ ద్వారా అనుసంధానమై ఉంటాయి. వాహనాలు తమ వేగం, ప్రయాణిస్తున్న దిశ (లొకేషన్), బ్రేకింగ్ పరిస్థితి వంటి కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు సమీపంలోని ఇతర వాహనాలకు చేరవేస్తాయి. ముందు వెళ్తున్న వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేసినా, రోడ్డుపై మలుపుల వద్ద ఏదైనా వాహనం నిలిచిపోయినా.. ఈ సిస్టమ్ వెంటనే వెనుక వస్తున్న డ్రైవర్‌ను అప్రమత్తం చేస్తుంది. వాతావరణం అనుకూలించని సమయాల్లో (పొగమంచు/భారీ వర్షం) లేదా డ్రైవర్ కంటికి కనిపించని (బ్లైండ్ స్పాట్స్) ప్రమాదాలను కూడా ముందుగానే పసిగట్టి ఇది అలర్ట్ ఇస్తుంది. దీనికోసం టెలికమ్యూనికేషన్స్ శాఖ ఇప్పటికే ఈ వాహనాల కమ్యూనికేషన్ కోసం ఒక ప్రత్యేకమైన రేడియో ఫ్రీక్వెన్సీని కేటాయించడం గమనార్హం.ఈ సరికొత్త సేఫ్టీ టెక్నాలజీ భారతీయ రవాణా రంగంలో ఒక 'విప్లవాత్మక మార్పు' అని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అభివర్ణించారు. ఈ వీ2వీ కమ్యూనికేషన్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తే.. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను ఏకంగా 80 శాతం వరకు తగ్గించే అద్భుతమైన సామర్థ్యం దీనికి ఉందని చెప్పారు.

అంచనా వ్యయం

ఈ పరికరాన్ని (డివైజ్) ముందుగా కొత్తగా తయారయ్యే కార్లు, బస్సులు, ట్రక్కులతో పాటు ద్విచక్ర (టూ-వీలర్) వాహనాల్లో అమర్చడాన్ని కేంద్రం తప్పనిసరి చేసే అవకాశముంది. తొలిదశ విజయవంతమైన అనంతరం, రోడ్లపై ఇప్పటికే తిరుగుతున్న పాత వాహనాల్లో కూడా ఈ టెక్నాలజీని అమర్చేందుకు వీలుగా ప్రభుత్వం భవిష్యత్తులో ప్రత్యేక నిబంధనలను తీసుకురానుంది. ఒక్కో వీ2వీ పరికరం తయారీ, అమర్చడానికి సుమారు రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య ఖర్చవుతుందని ప్రాథమిక అంచనా. రాబోయే సంవత్సరాల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలను పెంచడంలో ఈ నిర్ణయం ఒక కీలక మలుపుగా మారనుందని ఆటోమొబైల్ రంగ నిపుణులు భావిస్తున్నారు.

# సమాజ్ వాదీ పార్టీ లో చీలిక తప్పదా

లక్నో, జూన్ 19, (న్యూస్ పల్స్) తృణమూల్ కాంగ్రెస్ లో చీలికలు, శివసేన ఉద్ధవ్ వర్గంలో చీలికలు.. తాజాగా మరో పార్టీ కూడా చీలిక దిశగా ప్రయాణిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమాజ్ వాదీ పార్టీ. యూపీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ వార్త పెద్ద సంచలనం రేపుతోంది.సమాజ్ వాదీ ఎంపీలంతా బీజేపీ వైపు చూస్తున్నట్లు మంత్రి ఓం ప్రకాశ్ రాజ్ భర్ పెద్ద బాంబు పేల్చారు. దీంతో దేశ రాజకీయాలు ఆసక్తిగా మారాయి.సమాజ్ వాదీ పార్టీలో భారీ చీలిక తప్పదని, ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు ఇప్పటికే బీజేపీ వైపు వెళ్లేందుకు సిద్ధంగా వున్నారంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. మహారాష్ట్రపైనే దృష్టి పెట్టొద్దని, ఇప్పుడు యూపీ వంతు వచ్చిందంటూ వ్యాఖ్యానించారు. ఎవరైనా కొనుగోలు కావడానికి సిద్ధంగా వుంటేనే వారిని ఎవరైనా కొనుగోలు చేస్తారు. మహారాష్ట్ర గురించే కాకుండా యూపీ పై కూడా దృష్టి నిలపాలని మంత్రి అందులో పేర్కొన్నారు.సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నాయకుడు, అఖిలేష్ యాదవ్ బాబాయి అయిన రామ్ గోపాల్ యాదవ్ ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి ఒక లేఖను అందజేశారని, ఆ లేఖ పార్టీలోని ఒక వర్గం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉందనే సంకేతాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై సమాజ్‌వాదీ పార్టీ నుండి బీజేపీ నుంచి ఎటువంటి స్పష్టతా రాలేదు.తృణమూల్ కాంగ్రెస్ శివసేన లో జరిగినట్లుగా, ఉత్తరప్రదేశ్‌లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన సమాజ్‌వాదీ పార్టీలో ప్రస్తుతం చీలిక వచ్చే అవకాశం లేదని అక్కడి రాజకీయ పరిశీలకులు మరియు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఇటీవల కొన్ని అంతర్గత విభేదాలు మాత్రం వున్నట్లు సమాచారం.027 ఎన్నికలకు ముందు టికెట్ల కేటాయింపు విషయంలో కొందరు నాయకుల మధ్య అసంతృప్తి తలెత్తే అవకాశం ఉందని, ఇది పార్టీ మరియు అఖిలేష్ ప్రణాళికలకు విఘాతం కలిగించవచ్చని వారు భావిస్తున్నారు. గత రాజ్యసభ ఎన్నికల్లో జరిగిన క్రాస్-వోటింగ్ ఉదంతాలతో కూడా పరిశీలకులు దీనిని ముడిపెడుతున్నారు. సమాజ్ వాదీ పార్టీ తక్షణమే చీలిక వచ్చే సూచనలేవీ కనిపించనప్పటికీ, రాజ్‌భర్ చేసిన వ్యాఖ్యలు మాత్రం ఖచ్చితంగా ఒక రకమైన ప్రకంపనలను రేకెత్తించాయి. ఏది ఏమైనా, రాజకీయాల్లో ఏం జరుగుతుందో అంచనా వేయడం కష్టం; ఎప్పుడు మిత్రులు అకస్మాత్తుగా శత్రువులుగా మారుతారో, లేదా ఎప్పుడు చిరకాల రాజకీయ ప్రత్యర్థులు ఊహించని విధంగా మిత్రులుగా మారతారో ఎవరూ చెప్పలేం.అయితే, ఒకవేళ ఎస్పీ లో చీలిక ఏర్పడితే, దాని ప్రభావం ప్రధానంగా వచ్చే ఏడాది?అంటే 2027లో?జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై పడుతుంది. అంతేకాకుండా, పార్లమెంటరీ సమీకరణాలు కూడా మారవచ్చు. ప్రస్తుతం రాజ్యసభలో ఎస్పీ ప్రధాన ప్రతిపక్ష పార్టీలలో ఒకటిగా ఉంది, అలాగే రామ్ గోపాల్ యాదవ్ ఆ పార్టీకి చెందిన ప్రముఖ వ్యక్తి మరియు బలమైన గొంతుకగా ఉన్నారు. రాజ్యసభలో సమాజ్‌వాదీ పార్టీకి మొత్తం నలుగురు ఎంపీలు ఉన్నారు. ఒకవేళ పెద్ద సంఖ్యలో రాజ్యసభ ఎంపీలు పార్టీ మారితే, సభలో ప్రతిపక్షం బలహీనపడి, ప్రభుత్వం తన బిల్లులను సులభంగా ఆమోదించుకునే అవకాశం ఏర్పడుతుంది.

# 9 రోజుల పాటు ఆధ్యాత్మిక యాత్ర
# 33 శాతం తక్కువ ధర

బెంగళూరు, జూన్ 19, (న్యూస్ పల్స్) దేశంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాలను ఒకే ప్రయాణంలో దర్శించాలనుకునే భక్తులకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక అవకాశం కల్పిస్తోంది. ఉత్తర భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను కవర్ చేసే ప్రత్యేక తీర్థయాత్ర ప్యాకేజీని ప్రకటించింది. ఈ యాత్ర ద్వారా కాశీ, అయోధ్య, గయ, బోధ్‌గయ, ప్రయాగ్‌రాజ్ వంటి పవిత్ర ప్రదేశాలను సందర్శించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందవచ్చు.భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా నిర్వహించే ఈ యాత్ర సెప్టెంబర్ 9, 2026న ప్రారంభమై సెప్టెంబర్ 17న ముగియనుంది. మొత్తం తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ టూర్‌లో ప్రయాణికులకు దర్శనాలు, వసతి, భోజనం వంటి అన్ని ప్రధాన సదుపాయాలు కల్పిస్తారుఈ ప్రత్యేక రైలు తమిళనాడులోని తిరునెల్వేలి నుంచి బయలుదేరనుంది. మార్గమధ్యంలో విరుదునగర్, మదురై, దిండిగల్, తిరుచిరాపల్లి, విల్లుపురం, చెంగల్పట్టు, తాంబరం, చెన్నై ఎగ్మోర్, గూడూరు వంటి స్టేషన్లలో ప్రయాణికులు ఎక్కవచ్చు. దీంతో దక్షిణ భారత రాష్ట్రాల భక్తులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది.

గయ, బోధ్‌గయలో పుణ్యస్నానం లాంటి అనుభూతి

యాత్రలో మొదట గయ క్షేత్రాన్ని సందర్శించే అవకాశం ఉంటుంది. అక్కడ విష్ణుపాద ఆలయంలో ప్రత్యేక దర్శనం నిర్వహిస్తారు. అనంతరం బౌద్ధమతానికిఅత్యంత పవిత్రమైన బోధ్‌గయలోనిమహాబోధిఆలయాన్ని సందర్శిస్తారు.ఈప్రాంతాల్లోభక్తులకోసం వసతి, రవాణాఏర్పాట్లు ముందుగానేసిద్ధం చేస్తారు.

కాశీలో దివ్య దర్శనాలు

ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక నగరమైన వారణాసిలో భక్తులకు కాశీ విశ్వనాథ స్వామి దర్శనం కల్పిస్తారు. అలాగే అన్నపూర్ణ దేవి ఆలయం, విశాలాక్షి అమ్మవారి ఆలయం, కాలభైరవ ఆలయాలను కూడా సందర్శించే అవకాశం ఉంటుంది. సాయంత్రం గంగా నదీ తీరంలో జరిగే గంగా హారతి యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

శ్రీరాముడి జన్మస్థల దర్శనం

తదుపరి అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని సందర్శిస్తారు. అక్కడి ప్రధాన దేవాలయాలు, పుణ్యస్థలాలను కూడా యాత్రికులకు చూపిస్తారు. అనంతరం ప్రయాగ్‌రాజ్ చేరుకుని త్రివేణి సంగమం, ప్రసిద్ధ హనుమాన్ ఆలయాన్ని దర్శించే కార్యక్రమం ఉంటుంది.

టికెట్ ధరలు ఇవే

ప్రయాణికుల బడ్జెట్‌ను దృష్టిలో ఉంచుకుని మూడు కేటగిరీల్లో ప్యాకేజీలు అందిస్తున్నారు.

స్లీపర్ క్లాస్ ? రూ.16,700

3ఏసీ క్లాస్ ? రూ.26,100

2ఏసీ క్లాస్ ? రూ.34,100

పిల్లలకు ప్రత్యేక రాయితీ ధరలు వర్తిస్తాయి.

ప్యాకేజీలో కలిగే సౌకర్యాలు

ఈ యాత్రలో టికెట్ ధరతోనే పలు సేవలు అందుబాటులో ఉంటాయి.

రైలు ప్రయాణం

హోటల్ లేదా వసతి సదుపాయం

ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనం

స్థానిక రవాణా

ప్రముఖ పుణ్యక్షేత్రాల దర్శనం

టూర్ గైడ్, సమన్వయ సేవలు

33 శాతం వరకు రాయితీ

భారత్ గౌరవ్ పథకం కింద నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక యాత్రపై 33 శాతం వరకు రాయితీ అందిస్తున్నట్లు ఐఆర్‌సీటీసీ తెలిపింది. తక్కువ ఖర్చుతో ఉత్తర భారతదేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను దర్శించాలనుకునే భక్తులకు ఈ ప్యాకేజీ మంచి ఎంపికగా నిలవనుంది. భక్తి, పర్యాటకం, సౌకర్యవంతమైన ప్రయాణం అన్నీ ఒకే ప్యాకేజీలో పొందాలనుకునే వారికి ఇది ప్రత్యేక అవకాశం.

## కల్తీ నియంత్రణకు కొత్త ఫోర్స్

హైదరాబాద్, జూన్ 19, ప్రస్తుతం మార్కెట్‌లో ఏ వస్తువు చూసినా కల్తీమయంగా మారిపోయింది. తినే తిండి దగ్గరి నుంచి తాగే నీటి వరకు అన్నీ కల్తీలు చేస్తున్నారు. ప్రజలకు కావాల్సిన నిత్యావసర వస్తువులను కల్తీ చేసి.. కొందరు కేటుగాళ్లు భారీగా సొమ్మును వెనకేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతీ వస్తువులోనూ కల్తీ జాడలు ఉండటంపై సర్కార్ సీరియస్‌గా పరిగణించింది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కల్తీలకు చెక్ పెట్టేందుకు ఏకంగా ఒక స్పెషల్ ఫోర్స్‌ను తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిత్యావసర వస్తువుల కల్తీ ముఠాల ఆటకట్టించేందుకు ఈ స్పెషల్ ఫోర్స్ చర్యలు చేపట్టనుంది.హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆక్రమణలు, చెరువులు కుంటల్లో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ.. పెను సంచలనం సృష్టిస్తూ.. కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా .. డ్రగ్స్, గంజాయి సహా మత్తు పదార్థాల ముఠాల పాలిట శత్రువుగా మారిన ఈగల్ ఫోర్స్ లాగానే వస్తువుల్లో కల్తీని నియంత్రించేందుకు ఒక పవర్‌ఫుల్ స్పెషల్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టింది. అయితే ఈ స్పెషల్ ఫోర్స్ కేవలం తనిఖీలు మాత్రమే చేయకుండా.. కల్తీ కేటుగాళ్లపై సెర్చ్ అండ్ సీజ్ ఆపరేషన్లు నిర్వహించడం, వారికి భారీగా జరిమానాలు విధించేలా విశేషమైన అధికారాలను కట్టబెట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు.రెవెన్యూ, మున్సిపల్, హెల్త్, పోలీస్ శాఖల అధికారులతో కలిసి ఏర్పాటు చేయనున్న ఈ స్పెషల్ ఫోర్స్‌కు ఒక సీనియర్ ఐపీఎస్ అధికారిని బాస్‌గా నియమించే ఆలోచనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ స్పెషల్ ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి.. ఇప్పటికే సమగ్ర ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. హైదరాబాద్‌లో చెరువుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఏ రకంగా ఉక్కుపాదం మోపుతోందో.. అదే విధంగా కల్తీ దందాపైనా దూకుడుగా వ్యవహరించేలా ఈ కొత్త ఫోర్స్‌ను తయారు చేయనున్నారు.ప్రస్తుతం ఉన్న ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌లో తక్కువ మంది సిబ్బంది ఉండటంతోపాటు.. వారికి నామమాత్రపు అధికారాలు ఉండటంతో కల్తీగాళ్ల ఆటకట్టించడంలో సఫలం కాలేకపోతున్నారు. అదే సమయంలో కల్తీ చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని నిందితులు తప్పించుకుంటున్నారు. ఇలాంటివి దృష్టిలో పెట్టుకుని.. ఆ స్పెషల్ ఫోర్స్‌కు సర్వాధికారాలు కల్పించాలని సర్కార్ భావిస్తోంది. మార్కెట్లో దొరికే పాలు, నూనెలు, మసాలాల దగ్గరి నుంచి హోటళ్లలో లభించే ఆహార పదార్థాల వరకు ప్రతి ఒక్క వస్తువుపై ఈ ఫోర్స్ నిరంతర నిఘా పెట్టనుంది.ఈ స్పెషల్ ఫోర్స్‌కు ఆయా వస్తువుల శాంపిల్స్ సేకరించే అధికారం మాత్రమే కాకుండా.. నేరుగా ఆ వస్తువుల తయారీ కేంద్రాలపై దాడులు చేయడం.. ఆ వస్తువులు, సంబంధిత హోటల్‌ను కూడా సీజ్ చేసేలా చట్టపరంగా అధికారాలు ఇవ్వనున్నారు. కల్తీకి పాల్పడే వారి లైసెన్సులను రద్దు చేయడంతోపాటు వారికి రూ.కోట్లల్లో పెనాల్టీలు విధించి.. ఇంకోసారి అలాంటి కల్తీలకు పాల్పడకుండా చూసేలా రూల్స్‌ను కఠినతరం చేస్తున్నారు. ఈ కల్తీల వెనుక ఎంతటి పెద్ద వారి అండదండలు ఉన్నా.. వదిలిపెట్టకూడదనే స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నారు.కల్తీ వస్తువుల నిందితులపై నాన్ బెయిలెబుల్ కేసులు పెట్టేలా ఆ స్పెషల్ ఫోర్స్‌కు ప్రత్యేక న్యాయ విభాగాన్ని కూడా అనుసంధానం చేయనున్నారు.




**జూన్ 19 హైదరబాద్ (ప్రజాబలం ప్రతినిధి)** ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తమ్మ కోటి రెడ్డి జూన్ 16వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో భారత ఆర్థిక సంఘం (Indian Economic Association) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఉపన్యాసం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్ గారు, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యులు ప్రొఫెసర్ చేతన్ ఘటే గారు, స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ సహ-సంయోజకులు ప్రొఫెసర్ అశ్విని మహాజన్ గారు, అటల్ బిహారీ వాజ్‌పేయి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. డి. ఎన్. బాజ్‌పేయి గారు వంటి ప్రముఖులు వేదికను పంచుకున్నారు.

## బాటసారులకు ప్రమాదంగా మారిన ఎండిన చెట్లు చెట్లు విరిగి మృత్యువాత పడుతున్న వాహనదారుడు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 19 ములుగు** ములుగు అభయారణమైన ప్రాంతం ఈ ప్రాంతం నుంచి ఏటూరు నాగారం భద్రాచలం చత్తీస్గడ్ ప్రాంతాలకు వెళ్లాలంటే పస్రా నుండి మొదలుకుని తాడువాయి అభయాన్యం ఏటూరు నాగారం మంగపేట అభయారణ్యం

చత్తీస్గడ్ వెళ్లాలంటే టేకులగూడెం చెర్లకు వెళ్లాలంటే వెంకటాపురం అభయారణ్యం దాటి వెళ్ళవలసిన పరిస్థితి కనబడుతుంది 163 జాతీయ రహదారి రోడ్డు ఇరువైపులా పసర నుండి మొదలుకొని ఏటూరునాగారం జీడి వాగు వరకు అభయరన్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు ఎండిపోయి ఏ క్షణాన విరిగిపడతాయని భయంతో ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని వాహనాలను నడుపుతున్నారు ముఖ్యంగా వర్షాకాలం సీజన్ కావడంతో గాలి పెద్ద గాలులు ఎక్కువ కావడం దీనితో ఎండిన చెట్ల మండలు చెట్లు వానకు నాని రోడ్లపై పడడంతో చాలామంది వాహనదారులు మృత్యువాత పడిన సంఘటనలు చాలా ఉన్నాయి తక్షణమే ఫారెస్ట్ అధికారులు ములుగు జిల్లా డిఎఫ్ ఓ ఈ సంఘటనలను అర్థం చేసుకొని జాతీయ రహదారి 163 రహదారి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఎండిన చెట్లను తొలగించి బాటసారుల ప్రాణాలను కాపాడవలసిందిగా వాహనదారులు కోరుతున్నారు

## బాలికల భద్రతే లక్ష్యంగా షీ టీమ్స్ అవగాహన కార్యక్రమం




**మహబూబాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**

మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్.

విద్యతో పాటు భద్రతపై అవగాహన అవసరం -- షీ టీమ్ ఎస్ఐ కుమారి సునంద

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డా. పి. శబరిష్ ఐపీఎస్ గారి ఆదేశానుసారంగా ఈరోజు మహబూబాబాద్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల హైస్కూల్ నందు 9వ మరియు 10వ తరగతి విద్యార్థినుల కోసం షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ కుమారి సునంద గారు వారి సిబ్బందితో విద్యార్థినులకు :- మహిళల మరియు బాలికల భద్రత, షీ టీమ్స్ సేవలు, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,

ఈవ్ టీజింగ్, స్ట్రీట్ హరాస్మెంట్, వేధింపులు మరియు బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

అలాగే విద్యార్థినులు ఎలాంటి వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా షీ టీమ్స్,

పోలీస్ శాఖ లేదా తల్లిదండ్రులకు సమాచారం అందించాలని సూచించారు.

మహబూబాబాద్ షీ టీం నెంబర్ 8712656935 ,

అత్యవసర పరిస్థితుల్లో 100, 112 మరియు సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు.

విద్యార్థినులు తమ లక్ష్యాలను సాధించే దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, విద్యతో పాటు వ్యక్తిగత భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. షీ టీమ్స్ ద్వారా మహిళలు మరియు బాలికల భద్రత కోసం చేపడుతున్న చర్యలను వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు 200 మంది విద్యార్థినులు,

షీ టీం సిబ్బంది రమేష్ ,పార్వతి, హైమావతి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ఆదర్శంగా నిలిచిన గ్రామ ప్రముఖులు



**మహబూబాబాద్ మండలప్రజాబలం ప్రతినిధి:** మహబూబాబాద్: మండలంలోని జంగిలిగొండ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో పాఠశాల మూతపడే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్ గుండెల రేణుక ఇచ్చిన పిలుపుతో గ్రామ ప్రముఖులు స్పందించి ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు ముందుకు వచ్చారు.గ్రామ ఉపసర్పంచ్ కోయల అనిల్ తన కుమార్తెను, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మట్టికాసం వీరేష్ తన కుమార్తెను, ఐకేపీ వీవో- సీఏ గోల్కొండ స్రవంతి తన కుమారుడిని, ప్రైవేట్ ఉద్యోగులు వేముల మధు, వేముల మురళి, జర్నలిస్టు పోతుగంటి విజయ్ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో పాఠశాల మూతపడే ప్రమాదం నెలకొనడంతో గ్రామ సర్పంచ్ గుండెల రేణుక, ఉపసర్పంచ్ కోయల అనిల్, వార్డు సభ్యులు బోయిని వెంకటేశ్వర్లు, కొయ్యల కోమిరెల్లి, ఇరుగు రమేష్, రత్నపురం సునీతలు కలిసి బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండెల రేణుక మాట్లాడుతూ, గ్రామ ప్రభుత్వ పాఠశాల మనందరి ఆస్తి అని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించే కుటుంబాలకు ఇంటి నల్లా పన్నులు, ఇతర స్థానిక పన్నులను తన సొంత ఖర్చులతో చెల్లిస్తానని ప్రకటించారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాల అమలులో ఆ కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు స్వయంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, మరిన్ని కుటుంబాలు కూడా ప్రభుత్వ పాఠశాల వైపు అడుగులు వేస్తున్నాయి. దీంతో జంగిలిగొండ ప్రభుత్వ పాఠశాల పరిరక్షణకు గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.



## రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఉంది:జగ్గారెడ్డి

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు... 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/** రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా సంగారెడ్డిలోటిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసి 200 కేజీల భారీ కేక్ ని చిన్నారులతో కలిసి కట్ చేశారు, అనంతరం బీజేపీ నేతలకు జగ్గారెడ్డి సవాల్ విసిరారు బిఎచ్ఈఎల్, బిడిఎల్,ఓడిఎఫ్,ఇక్రిశాట్,ఐఐటీ హైదరాబాద్ లాంటి కేంద్ర సంస్థలు సంగారెడ్డి జిల్లాకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది,బీజేపీ మాత్రం ఉన్న కేంద్ర రంగ సంస్థలని ప్రయివేటీకరణ చేస్తుంది,బీజేపీ నేతలు నెహ్రూ పాలనని బ్రేక్ చేశామని సంబరాలు చేస్తున్నారు,రాహుల్ గాంధీ తల్లి, తండ్రి, తాత, నానమ్మ, ముత్తాత దేశం కోసం ఎం చేశారో నేను చెబుతా మరి 12 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో ఏం చేశారో సమాధానం చెబుతారా ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల పేరుతో ప్రధాని మోడీ యువతకి 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు,బీజేపీ నేతలు దేవుళ్ల పైనే కుట్రలు చేస్తున్నారా ఇతర పార్టీలకు దేవుళ్ళతో సంబంధాన్ని వీడదీశారు,రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా చిన్నారులకు 350 మంది సైకిళ్లు పంపిణీ చేశాం రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఉమ్మడి రాష్ట్ర ప్రజలతో పాటు, దేశ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి అని జగ్గారెడ్డి అన్నారు,






## సుంకరి ఈశ్వరమ్మ దినకర్మకు హాజరైన బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 19**బిఇటీవల మరణించిన సుంకరి ఈశ్వరమ్మ గారి దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను కాకులమర్రి లక్ష్మణ్ బాబు పరామర్శించి, సుంకరి ఈశ్వరమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు

ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, వారి తక్షణ అవసరాల నిమిత్తం లక్ష్మణ్ బాబు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 20 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, జూన్ 19 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండలం హోతి బి గ్రామంలో 20 లక్షల రూపాయలు నిధులతో చేపట్టిన పనులను ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రారంభించారు. శుక్రవారం గ్రామంలో పంచాయతీ నిధులు 10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, 10 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ మచ్చేందర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నారాయణతో కలిసి ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య గ్రామంలో అంతర్గత మురుగునీటి వ్యవస్థ మెరుగుపరచాలని లక్ష్యంతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవర్చుకుని వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహణ




**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )జోన్ 19** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏ ఐ సి సి) అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం దేశ నిర్మాణంలో అందించిన సేవలు చిరస్మరణీయమని, మాజీ ప్రధానులు రాజీవ్ గాంధీ దూరదృష్టి భారతదేశాన్ని సమాచార సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపిందని, ఇందిరా గాంధీ నాయకత్వం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, దేశ ఐక్యత, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి నేరుగా ప్రజల మధ్యకు వెళ్లే నాయకత్వం ఆయనదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్, నాయకులు వీరేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి, మన్నేపల్లి సాంబశివరావు, పట్వారీ శశిధర్, రాములు గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, గిరిబాబు, శేఖర్ ముదిరాజ్, భాష్పక యాదగిరి, విజయ్ భాస్కర్ రెడ్డి, యాదయ్య, హరి కిషన్, జంగం గౌడ్, ప్రభాకర్, మెహమూద్, మునాఫ్ ఖాన్, శ్రీహరి గౌడ్, గఫర్, జావేద్, భరత్, సతీష్, జయసాయి, రాజు, లక్ష్మణ్, శివ గౌడ్, శ్రీనాథ్, శ్రీకాంత్ గౌడ్, రవి కుమార్ గౌడ్, హనుమంతు, తిరుపతి, వెంకట్ రెడ్డి, అలీ, నర్సింగ్ రావు, ఇస్మాయిల్, బాలరాజ్ ముదిరాజ్, సాయి కిషోర్, ముజీబ్, శివ, శంకర్, దస్తగిరి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్, చంద్రమౌళి, కోటేష్, బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, లక్ష్మి, అనిత, పర్వీన్, జయ, నాజియా, డివిజన్ అధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, డీసీసీ, సేవాదళ్ నాయకులు, మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నవాళ్లను కంగారు పెడుతుందేంటీ..?

హైదరాబాద్, జూన్ 19, సమస్యల పరిష్కారం కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్ దగ్గరకు ఎందుకు క్యూ కడుతున్నారు,,? ఇంకా మూడేళ్ళ పాలన మిగిలి ఉండగానే ఏంటీ పరిస్థితి మనం ప్రతి రోజు అర్జీలు తీసుకుంటున్నాఎందుకు ఇలా జరుగుతోంది ఎక్కడ తేడా కొడుతోంది? అంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం కూటమి వర్గాల్లో ఈ తరహా చర్చలు పెరిగిపోతున్నాయట. సమస్యలు ఉంటే పరిష్కారం కోసం అధికారంలో ఉన్నవాళ్ళ దగ్గరికి రావాలిగానీ ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడిని కలిసి విన్నవించుకోవడం ఏంటంటూ కూటమి నాయకులు ఆలోచనలో పడ్డట్టు తెలుస్తోంది. ఇప్పటికి అయ్యింది.. రెండేళ్ళు మాత్రమే. ఇంకా మూడేళ్ళ పాలన మిగిలే ఉంది. అయినా సరే ఇంత త్వరగా ఎందుకు రియాక్ట్ అవుతున్నారు, వాళ్లకు జగన్ ఎందుకు గుర్తుకు వస్తున్నాడంటూ ప్రభుత్వ పెద్దలు తర్జనభర్జన పడుతున్నట్టు సమాచారం. మొన్నటిదాకా అధికారంలో ఉన్న పార్టీ, ప్రస్తుతం పోరుబాట పడుతోంద కాబట్టి ఏవో చిన్నా చితకా ఇబ్బందుల గురించి చెప్పుకుంటే సరేగానీ రకరకాల సమస్యల పేరుతో బాధితులంతా వరుసబెట్టి జగన్‌ను ఎందుకు కలుస్తున్నారంటూ ఆరా తీయడం మొదలైందని చెప్పుకుంటున్నారు. ముందు అమరావతి రైతులు, తర్వాత ఆరోగ్య శ్రీ నిధులపై ఆశా యూనియన్, డీఎస్సీ 2026 పరీక్ష రాసి ఉద్యోగాలు రాని అభ్యర్థులు, రాజమండ్రి కల్తీ పాల బాధితులు, తాజాగా ఆక్వా రైతులు ఇలా సమస్యలు ఉన్నవారంతా వరుసగా జగన్‌ను కలవడం తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. అటు డీఎస్సీ విషయంలో వైసీపీ దూకుడుగా వెళ్తోందా.. అనే చర్చ కూడా కూటమిలో జరుగుతోందట. ప్రతి వారం.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు, లోకేష్ అర్జీలు తీసుకుంటున్నారని? అదే విధంగా మంత్రులు ఎవరో ఒకరు అందుబాటులో ఉంటున్నారని.. అయినాసరే ఇదేం పరిస్థితి అని మాట్లాడుకుంటున్నట్టు సమాచారం. ఒకవేళ జగన్ పిలిపించుకుని మాట్లాడుతున్నారని అనుకుందామనుకున్నా.. ఇలా వరసగా అంతా వెళ్లడాన్ని మాత్రం ప్రత్యేకంగానే చూడాలంటున్నాయి కూటమి వర్గాలు. రెండేళ్ళకే పరిస్థితి ఇలా ఉంటే.. ముందు ముందు ఇంకెలా మారుతుందన్న చర్చలు సైతం నడుస్తున్నాయి. వైసీపీ నిర్వహించి వెన్నుపోటుకు రెండేళ్ళు కార్యక్రమం విజయవంతం అయిందని కూడా కూటమిలో గుసగుసలాడుకుంటున్నారట. వైసీపీ క్యాడర్ పెద్ద సంఖ్యలో బయటకు రావడం, కొన్ని నియోజకవర్గాల్లో కార్యక్రమం సక్సెస్ అవడం తమకు ఇబ్బందేనని మాట్లాడుకుంటున్నట్టు సమాచారం. ఒకవైపు ప్రతిపక్షం నిర్వహించిన కార్యక్రమం సక్సెస్ అవడం, మరోవైపు వివిధ వర్గాల బాధితులు జగన్‌ను కలవడం కూటమి నేతల్ని ఆలోచనలో పడేస్తోందట.

## నేతాజీ నగర్ లో శ్రీ సాయినాధుని 16వ వార్షికోత్సవ పూజా కార్యక్రమం

### పాల్గొన్న జోషి రాఘవేంద్ర శర్మ, బేరి రాంచందర్ యాదవ్
### సాయినాధుని దీవెనలు ప్రజలకు కలగాలని పూజలు చేసిన బేరి రామచందర్ యాదవ్
### గారెల వెంకటేష్ అమృత ముదిరాజ్ కుటుంబ సభ్యుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం

**గచ్చిబౌలి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) జూన్ 19**గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ గుల్ మోర్ పార్క్ మన శ్రీ సాయి బృందావన క్షేత్రం 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు జోషి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీశ్రీ మాధవ నంద సరస్వతి స్వామి వారికి పాదపూజ మధ్యాహ్నం 1గంటలకు అన్నదానం కార్యక్రమం అన్న సమారాధనకు సాయి ఫోటో స్టూడియో యజమాని, అమృత పతాంజలి యోగ గురువు గారెల వెంకటేష్ అమృత ముదిరాజ్ కుటుంబ సభ్యుల సహకారంతో నలుగురు దాతలు నేతాజీ నగర్ లో నిర్వహించారు. ఈ వేడుకల్లో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, ఆలయ





ప్రధానార్చకులు జోషి రాఘవేంద్ర శర్మ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీలోని భక్తులు అందరు సహ కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ గురుదత్త సద్గురు సాయినాధుని దర్శించుకున్నారని బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలియజేశారు. స్వామివారిని దర్శించుకున్న బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడాలి పాడిపంటలు బాగుండాలి అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలన్నారు. అందరూ ఐక్యమత్యంతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, నెహ్రు నగర్ శ్రీకాంత్, నరసింహ, నాందేవ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, నారాయణ, మహిళా సంఘం చిట్టెమ్మలాల్ రెడ్డి, సత్యమ్మ, వెంకటేష్ మేస్త్రి, మనోజ్ ముదిరాజ్, ఎన్ఎన్ రెడ్డి బోటిక్ టెక్స్టైల్స్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి దంపతులు, మౌలానా, సాయి భక్తులు ఆగమయ్య గౌడ్, సతీష్, మరియు పెద్ద ఎత్తున సాయి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### ::సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 19 ములుగు**శుక్రవారం ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.




ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, వాటి తిరిగి స్వీకరణ, ఓటరు వివరాల ధృవీకరణ తదితర ప్రక్రియలను ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. జిల్లాల వారీగా ఎస్ఐఆర్ అమలుకు చేపట్టిన చర్యలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాల వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ప్రక్రియను జిల్లాకలెక్టర్లు, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పకడ్బందీగా నిర్వహిస్తామని, ప్రతి దశను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని వివరించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విజయభాస్కర్, ఎన్నికల తహసీల్దార్ సలీం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు

తుగ్గలి: : తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామంలోని రైతు సేవా కేంద్రం యందు శుక్రవారం రైతులకు ప్రభుత్వం సరఫరా చేసిన సబ్సిడీ వేరుశనగ విత్తనాలను టిడిపి సీనియర్ నాయకులు ప్రతాప్ యాదవ్,మోహన్, రామ్మోహన్,సొసైటీ డైరెక్టర్ మోహన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్ కృషితో మండలంలోని రైతులకు సకాలంలో సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు,అవసరమైన ఎరువులు,మందులు అందుతున్నాయని తెలిపారు.రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులను సాధించాలని వారు తెలిపారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ వీరేంద్ర,వెంకటరాముడు, మనోహర్ గ్రామ నాయకులు మరియు రైతులు,వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షణే ధ్యేయం

## ఏటూరునాగరంలో ఘనంగా 'గోపాల గోశాల' కొబ్బరికాయ కొట్టి గోశాలను ప్రారంభించిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత

**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 19** గోమాత సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు

గోరక్షణ మరియు గోసేవకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, గోమాతలను సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని ఏటూరునాగరం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు.



బిఏటూరునాగరం స్థానిక పరిధిలో నూతనంగా నిర్మించిన గోశాల ను సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు శుక్రవారం సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, మూగజీవాలైన గోవుల సంరక్షణ కోసం, వాటికి సురక్షితమైన ఆశ్రయం కల్పించాలనే సత్సంకల్పంతో ఈ గోశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరి సహకారం, భాగస్వామ్యంతో ఈ గోశాలను మరింత ముందుకు తీసుకెళ్లి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. గోరక్షణ కోసం స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున మద్దతుగా నిలవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, కాకులమర్రి ప్రదీప్ రావు, ఉప సర్పంచ్ ఎల్లయ్య, తాడూరి రఘు, వలి బాబా, బాబా, చంద్రబాబు, జాడి బోజరావు, కొండాయి చిన్ని, గండేపల్లి నరసయ్య, ముస్తఫా, మరియు స్థానిక వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# రాహుల్ గాంధీ గారి 56వ, జన్మదిన వేడుకలు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 19**శుక్రవారం మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ప్రతిపక్షనేత కాంగ్రేస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ రాహుల్ గాంధీ గారి 56వ, జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రేస్ నాయకులు....

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇంచార్జి (సర్పంచ్ )జాడి రాంబాబు,మండల కాంగ్రేస్ నాయకులు, జిల్లా నాయకులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రేస్ నాయకులు, డైరెక్టర్లు, చైర్మన్లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ హోదాల కాంగ్రేస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## హరితహారం లో భాగంగా కొండాపూర్ లో మొక్కలు నాటిన టిఆర్ఎస్ నాయకులు ఎండి అలోద్దీన్ పటేల్





**కొండాపూర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) జూన్ 19** శుక్రవారం రోజు కొండాపూర్ డివిజన్లో మొహ మ్మద్ అలావుద్దీన్ పటేల్ జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో హరిత హారం అని ఒక మంచి కార్యక్రమాన్ని కొండాపూర్ లో మొక్కలు నాటడం జరి గింది.అడవు ల శాతాన్ని పెంచడానికి పర్యావరణ సమతులను కాపాడడానికి చేపట్టిన ఒక్క బృహతమైన కార్యక్రమం. వర్షపా తాన్ని పెంచడం భూగర్భ జల మట్టాన్ని పెరుగుపరచడం ప్రభుత్వం ప్రతి సంవ త్సరం కోట్లేది మొక్కలను నర్సరీల ద్వారా సిద్ధం చేసి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తుంది ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రజా ఉద్యమంగా సాగుతుంది పాఠశాల విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు ఉద్యో గాలు సామాన్య ప్రజలు మొక్కలు నా టడం చురుగ్గా పాల్గొనడం జరిగింది మొక్కలు నాటడమే కాకుండా అవి బ్రతికేయలా చూడటానికి గ్రీన్ పీరియడ్ లాంటి కమిటిను ఏర్పాటు చేసి పరిగ ణిస్తారు రహదారులు రాష్ట్ర రహదారు

ల వెంట ఇరువైపులా వరుస మొక్కలు నాటడం దీని యొక్క కీలక భాగం పచ్చ దనం పెరగడం వల్ల గాలిలోని కాలుష్యం తగ్గి స్వచ్ఛమైన గాలి లభిస్తుంది ఉష్ణోగ్ర త తగ్గే అవకాశం ఉంటుంది నాటడం ద్వారా రైతులకు ప్రజలకు భవిష్యత్తులో ఆదాయం కూడా లభిస్తుంది. ఇట్లు మీ మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ కొండా పూర్ డివిజన్ బీ ఆర్ఎస్ పార్టీ కార్పొరే టర్ అభ్యర్థి.

# రాహుల్ గాంధీ గారి. 56 పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 19**ఏటూరు నాగారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు మాట్లాడుతూ.

భారత సమాజంలో అల్లుక పోయినా కుల వ్యవస్థను రాహుల్ గాంధీ అన్ని సమస్యలకు మూలం కుల వ్యవస్థ. ఈ కుల వ్యవస్థను రూపు మాపితే అన్ని కులాలు ఆర్థికంగా అసమానతలు తొలగి అభివృద్ధి చెందుతాయని రాహుల్ గాంధీ అన్నారు ఈ కుల వ్యవస్థ ఆధారిత జనాభా లెక్కలు తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు ప్రభుత్వ ఉద్యోగాలలో విద్యలో రాజకీయ ప్రాతినిధ్యంలో

ఓ బి సి ఎస్ సి ఎస్ టి వర్గాలకు వాస్తవ స్థితి ఏమిటో అర్థమయ్యేలా కులగనన అత్యవసరమని అభిప్రాయపడ్డారు దేశంలో 90 శాతం పైగా ఉన్న వెనుకబడిన వర్గాల జనాభా అధికారంలోకి వస్తే న్యాయంగా వారి వాటా వారికి దక్కుతుందని తెలియజేసినారు

రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జూడో యాత్ర రాహుల్ సామాజిక న్యాయ దృక్పథానికి సజీవ వ్యక్తికరం గా నిలిచింది కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3,570 కిలోమీటర్లు నడిచి ఆర్థిక అసమానత మత విద్వేషం నిరుద్యోగము ను లేవనెత్తారు

ఈ యాత్రలో రాహుల్ మారుమూల గ్రామంలో రైతులతో కార్మికులతో పేదలతో నేరుగా కలుసుకొని వారి సమస్యలను తెలుసుకొని కన్నీళ్లను స్వయంగా చూసి వారి జీవిత రాజకీయమును ఎ జెండగా మార్చుకున్నాడు వాళ్లను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాడు


మహిళా బిల్లును కూడా సామర్ధించినాడు మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని సంపూర్ణ మద్దతు కూడా ప్రకటించాడు

రాజ్యాంగమే ఆయుధంగా తన ప్రసంగంలో భారత రాజ్యాంగాన్ని ప్రస్తావించారు అంబేద్కర్ రచించిన రాజ్యాన్ని సమానత్వాన్ని లౌకిక విలువలను మైనార్టీల హక్కులను ఎలా పరిరక్షిస్తుందో తెలిపారు పార్లమెంటులో రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శించడం కేవలం ఒక చర్య కాదు అది ఒక స్పష్టమైన రాజకీయ సందేశం హిందువులు మైనార్టీలు అవినాభావ సంబంధంతో కలిసి ఉండాలని అన్నాడు

మైనార్టీల పై వివక్ష హింస మతం పేరిట జరుగుతున్న విభజన ఇవన్నీ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన ఘాటుగా విమర్శించారు

రాహుల్ గాంధీ సామాజిక న్యాయ దృక్పథం భారత రాజకీయ చేర్చ ను ఒక కొత్త స్థాయికి తీసుకెళ్లింది కులగనన ఆర్థిక సమానత్వం మత సహనం మహిళా సాధికారత ఈ నాలుగు అంశాలను ఒకే సూత్రంతో అనుసంధానించే ప్రయత్నం ఆయన చేస్తున్నాడు అని అన్నారు

# భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 19 కలెక్టరేట్**రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్

హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుండి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి కలిసి హాజరయ్యారు.




ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూధార్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి భూ యజమానికి ఖచ్చితమైన భూ వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అలాగే భూభారతి కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సాదా బైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని పేర్కొన్నారు.జిల్లాల్లో కొనసాగుతున్న నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎంపిక చేసిన గ్రామాల్లో నక్షా డిజిటల్ భూ మ్యాపింగ్ పనులను నాణ్యత ప్రమాణాలతో అమలు చేయాలని ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ భూ రికార్డుల ఆధునీకరణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడానికి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల కేంద్రాల్లో ఎస్ఐఆర్ పై శిక్షణ

**జహీరాబాద్, జూన్ 19 ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాలతో ఈనెల 20న నియోజకవర్గం లోని జహీరాబాద్, జరా సంఘం, న్యాల్కల్, మోగడంపల్లి, కోహిర్ మండల కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు బూత్ లెవెల్ ఏజెంట్లకు ఎస్ఐఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆర్డీవో దేవుజ తెలిపారు. శనివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, బూత్ లెవెల్ అధికారులు, ఏజెంట్లు సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, మంత్రి దామోదర్ రాజనర్సింహా



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** ప్రజల నాయకుడు భారత రాజ్యాంగ విలువల పరిరక్షకులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీకి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు, తెలియజేసిన మంత్రి దామోదర్రాజనర్సింహ,రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడంలో, సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడడంలో, మీ అంకితభావం లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.సామాజిక న్యాయం, సమానత్వం, సామరస్యం, కరుణ, వంటి కాంగ్రెస్ పార్టీ ఆదర్శాలను మీరు మీ నాయకత్వం ద్వారా ప్రతిబింబిస్తున్నారు, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, అణగారిన వర్గాల గొంతుకగా నిలవడం, మీ ప్రజాసేవకు నిదర్శనం.మీరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, మరింత శక్తి సామర్థ్యాలతో దేశ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము...

## దేశ ప్రజల గొంతుకై నిలుస్తున్న ప్రజా సేవకుడు మన రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు: జగదీశ్వర్ గౌడ్



**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) జోన్ 19** భారత్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి తెలం గాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్క రించుకొని కొండాపూర్ ప్రభుత్వ ఆసు పత్రిలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘు నందన్ రెడ్డి,మరబోయిన అనిల్ కు మార్ యాదవ్,రాములు గౌడ్,డివి జన్ అధ్యక్షులు జహంగీర్,అలీ,నగేష్ నాయక్,నాయకులు కట్ల శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,శామ్యూల్ కార్తీక్,విజయ్ భాస్కర్ రెడ్డి,పట్వారీ శశిధర్,మన్నేపల్లి సాంబశివ రావు, యలమంచి ఉదయ్ కిరణ్,నర్సింగ్రావు,శివ,ఇస్మాయిల్,హరి కిషన్, యాదయ్య,వెంకట్ రెడ్డి,గఫూ ర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ ముదిరా జ్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మహేందర్,భాస్కర్ చారి,జయ సాయి,సతీష్,మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యల క్ష్మి,జయ, శాంత,అనిత తదితరులు పాల్గొనారు.

## మర్పల్లి ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన శాంత మేడం ఘనంగా సన్మానించిన సిబ్బంది



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 19 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన శాంత మేడం ని ఘనంగా స్వాగతించి సిబ్బంది అందరూ కలిసి సన్మానం చేసినట్టు తెలిపారు



## హన్మక్కపల్లి లో ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి 19 జాన్** వేములవాడ అర్బన్ మండలం హన్మక్కపల్లి లో సింగారపు సతీష్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని పేదవాడి ఇంటికి వెలుగు ఈ గృహలక్ష్మి పథకం ద్వారా ఆసరాగా ఉంటుందని ప్రతి పేదవారికి ఇంటి నిర్మాణం అనేది ఎంతో ముఖ్యమని వారన్నారు.

## మర్పల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు రఫీ యో దిన్ ను ఘనంగా సన్మానించిన మొహమ్మద్ గౌసో ద్దీన్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 19 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల సర్పంచ్ ల సంగం అధ్యక్షుడిగా సీనియర్ సర్పంచు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ మహమ్మద్ రఫీయో దిన్ ను మర్పల్లి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గౌసోద్దీన్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మహమ్మద్ సలీముద్దీన్ శాలువాతో సన్మానించి కేక్ తినిపించిఘనంగా సన్మానం చేసినట్టు తెలిపారు సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రజాసేవలో ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వారి చేతుల మీదుగా చేయడం చాలా సంతోషం ఇంకా వారు ఉన్నతమైన పదవులు ఆస్వాదించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగాలని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గోసో దిన్, మాజీ సర్పంచ్ మహమ్మద్ సలీమో దీన్ శాలువాతో సన్మానించి కేక్ తినిపించడం జరిగిందని తెలిపారు

# చోరీ కేసులో నిందితుడి అరెస్ట్



**జహీరాబాద్, జూన్ 19 ప్రజాబలం ప్రతినిధి:** న్యాల్కల్ మండలంలోని రామ్ తీర్థ్ గ్రామంలో చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు హద్నూర్ ఎస్సై సుజిత్ తెలిపారు. ఈనెల 14న గ్రామంలోని మజీద్ లో ఎంప్లిఫయర్ చోరీ జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుతో కేసు చేసి దర్యాప్తు ప్రారంభించమన్నారు. శుక్రవారం ముంగి ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టి సాఫాన్, నామన్ అనే ఇద్దరు నిందతులను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. వారి వద్ద నుండి 16 వేల విలువగల ఎంప్లిఫైయర్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# నీట్ (యూజీ)--2026 లపరీక్ష సర్వం సిద్ధం...

**మధ్యాహ్నం 1.30 గంటలు కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.**

**అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/జిల్లాలో ఈ నెల 21 (ఆదివారం)మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు,జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,924 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు,ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి,ఎన్‌టిఏ వెబ్‌సైట్



నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు,ఆధార్ కార్డు,పాన్ కార్డు, పాస్‌పోర్ట్,స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు,రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో,పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే అని పాటించాల్సిన అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి,ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి,పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి,స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు,ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం ,బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు,గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు,పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారు,అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు,నీట్ (యూజీ)--2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

## శాతవాహనలో "బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ" పుస్తకావిష్కరణ

కరీంనగర్ స్థానిక శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ" పుస్తకాన్ని శుక్రవారం ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ పరిపాలన భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ పాల్గొనగా పుస్తక ప్రధాన రచయిత వాణిజ్యశాఖాధిపతి, ఓఎస్డీ టు వి సి డా. డి. హరికాంత్ , సహ రచయిత వాణిజ్య శాఖ పరిశోధక విద్యార్థి, గోదావరిఖని పీజీ కళాశాల అధ్యాపకుడు అనిల్ బోనాల రచించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, పరిశోధన పద్ధతులపై విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకం రూపొందించడం అభినందనీయమని అన్నారు. పరిశోధన రంగంలో నాణ్యత పెంపొందించడానికి ఇలాంటి పుస్తకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో అకాడమిక్ ప్రచురణలు రావడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అన్నారు. రచయితలు భవిష్యత్తులో మరిన్ని పరిశోధనాత్మక గ్రంథాలు వెలువరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డా. కె. తిరుపతి, డా. బి. నరేష్, డా. బి. పరశురాములు, డా. మనోజ్ కుమార్, కిషన్ తదితరులు పాల్గొని రచయితలను అభినందించారు.

# జహీరాబాద్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**జహీరాబాద్, జూన్ 19 ప్రజాబలం ప్రతినిధి.** జహీరాబాద్ పట్టణంలో ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు ఆధ్వర్యంలో హుగ్గేల్లి గ్రామంలో కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలను జరిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి నివాసంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ యూనుస్, ఎంజి రాములు, నరేష్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు విశిష్ట సన్మానం

## రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కు సన్మానం



**పెద్దపల్లి, జూన్ – 19, ప్రజాబలం ప్రతినిధి :** విద్యా ప్రమాణాల పెంపులో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా విద్యాశాఖ అధికారులకు విశిష్ట గౌరవం లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యా రంగంలో నాణ్యతాభివృద్ధి, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, పాఠశాలల సమర్థ నిర్వహణలో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపినందుకు ఈ గుర్తింపు లభించింది. వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది సమక్షంలో ఈ సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా రంగ భాగస్వాములు మరియు సిబ్బంది అందరికీ జిల్లా యంత్రాంగం అభినందనలు తెలియజేసింది. జిల్లా విద్యా రంగ అభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ గౌరవం సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు.

## మ్యారేజ్ పై వార్ ఎఫెక్ట్...

హైదరాబాద్, జూన్ 19, తెలుగు రాష్ట్రాల్లో శుభకార్యాల సీజన్ మళ్లీ మొదలైంది. అధిక జేష్ట మాసం ముగిసింది. దీంతో శుభకార్యాలు మొదలయ్యాయి. జూలై 9 వరకు వివాహాలు, గృహప్రవేశాలు, శంకుస్థాపనలకు సంబంధించి అనుకూలమైన ముహూర్తాలు ఉన్నాయి. దాదాపు నెల రోజుల తర్వాత మళ్లీ శుభకార్యాల సీజన్ మొదలైంది. ఈనెల 15 నుంచి జూలై 9 వరకు పరిమిత శుభ ముహూర్తాలు ఉండడంతో.. వివాహాలు, గృహప్రవేశాలకు ముహూర్తాలు డిసైడ్ చేస్తున్నారు. జూలై 15 నుంచి ఆషాడమాసం, గురు మూఢం ప్రారంభం అవుతుంది. మళ్లీ ఆగస్టు 15 వరకు ముహూర్తాలు లేవు. మళ్లీ శ్రావణమాసంలోనే ముహూర్తాలు ఉన్నాయి.జూలై 9లోపు వేలాది వివాహాలు నిశ్చయం అయినట్లు తెలుస్తోంది తెలుగు రాష్ట్రాల్లో. జూన్ తో పాటు జూలై నెలలో ఈ ముహూర్తాలు కొనసాగనున్నాయి. ప్రధానంగా జూన్ 19, 20, 21, 22, 24, 25, 26, 27, 28 తేదీల్లో ముహూర్తాలు ఉన్నాయి. మరోవైపు జూలైలో 1, 6, 7, 9 తేదీలు కూడా ముహూర్తాలు ఉన్నట్లు పండితులు చెబుతున్నారు. పరిమిత ముహూర్తాలు కావడంతో అటు పురోహితులు, ఫంక్షన్ హాల్, క్యాటరింగ్ కు విపరీతమైన డిమాండ్ ఉంది. ముఖ్యంగా పురోహితులను ముందే మాట్లాడుకుంటున్నారు.మార్కెట్లో అన్ని రకాల ధరలు పెరిగాయి. దానికి కారణం యుద్ధం గా చూపుతున్నారు. ఇప్పుడు వివాహాలకు సంబంధించిన అన్ని రకాల ధరల పెరుగుదలకు యుద్ధం కారణమని చెబుతున్నారు. డెకరేషన్ తో పాటు ఇతర ఖర్చులు కూడా పెరిగాయి. డీజిల్ తో పాటు పెట్రోల్ ధరలు పెరగడంతో వాహనాల కిరాయి పెంచేశారు. నిత్యవసర వస్తువులతో పాటు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలు పెరగడంతో.. క్యాటరింగ్ నిర్వాహకులు తమ ధరలను పెంచేశారు. ఇక ప్లేటు భోజనం ధర కూడా పెరిగింది. గతంలో ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు చేసేవారు. ఇప్పుడు పది లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. శుభకార్యాలు అంటేనే ప్రధానంగా బంగారం కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. కానీ సామాన్యులు కొనలేని స్థితిలో బంగారం ధరలు ఉన్నాయి.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏఐ పై శిక్షణ కార్యక్రమం...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్నా-అక్క మెంటార్ షిప్ లో కార్యక్రమంలో భాగంగా కృతిమ మేధస్సు (ఏఐ) డిజిటల్ లెర్నింగ్ అంశాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది,కాలేజీ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ పి.జానకి దేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా విద్యార్థులు ఏఐ డిజిటల్ సాంకేతికతపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు,ఈ శిక్షణా విద్యార్థులకు ఆధునిక బోధన నైపుణ్యాలను అందిస్తుందని తెలిపారు,కళాశాల ప్రిన్సిపల్.పి జానకి దేవి శిక్షణలో పాల్గొని ఏఐ వినియోగం,డిజిటల్ సాధనలు.స్మార్ట్ తరగతి గదులు,ఆన్లైన్ విద్య అవసరాలు,ఆధునిక బోధనా విధానాలపై శిక్షణ ఇచ్చారు,విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యంని తెలిపారు,ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఎం. దేవ సుగుణ రావు నోడల్ ఆఫీసర్టీ,శ్రీమతి టి.మంజుల,కళాశాల ప్రిన్సిపల్ పి.జానకి దేవి, ఈ ఈ ఈ.డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఇందిరా ప్రియదర్శిని అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల్లో పురోగతి కనిపించాలి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 19 కలెక్టరేట్** :: మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రాధాబాయి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా పోలీసు అధికారి సుధీర్ రామ్నాద్ కేకన్, అటవీ శాఖ జిల్లా అధికారి వికాస్ మీనా, దిశా కమిటీ సభ్యులు పూర్ణచందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఎంపీ పోరిక బలరాం నాయక్ జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శాఖల వారీగా సమగ్రంగా సమీక్షించి, పనుల అమలులో ఎటువంటి జాప్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.

జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు కోసం తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాల విద్యార్థులతో గిరిజన ప్రాంతాలలో వైద్య శిక్షణ శిబిరాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

సమగ్ర శిక్ష కార్యక్రమం, మధ్యాహ్న భోజన పథకం అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

వ్యవసాయ రంగంపై మాట్లాడుతూ యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, ఆన్లైన్ విధానం ద్వారానే ఎరువుల కొనుగోలు, అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గుచూపేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

ములుగు, ఏటూరునాగారం ప్రాంతాలలో రింగ్ రోడ్ ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన పనుల జాబితాను రూపొందించి ప్రాధాన్యత క్రమంలో అమలు చేయాలని సూచించారు.

ఈసందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల పనితీరుపై దిశా సమావేశంలో సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, ఆరోగ్య శాఖలో ఓపీ సేవలు, మందుల లభ్యత, వైద్య పరికరాల అందుబాటు, పాఠశాలలు పునఃప్రారంభం నేపథ్యంలో విద్యాశాఖ చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.

సమావేశానికి హాజరైన మహిళా కమిషన్ సభ్యులు, దిశా కమిటీ సభ్యులు, అధికారులు, సమన్వయంతో సహకరించారని, జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే దిశగా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా సమావేశం నిర్వహిస్తూ అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్ష కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రవికుమార్, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com